



# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | సోమవారం | 03-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి : 4 | సంచిక : 273 | పేజీలు : 4 | వెల : రూ. 1/-


## సన్నబియ్యం పథకం కేంద్ర ప్రభుత్వానిదే

- దమ్ముంటే సన్నబియ్యం పథకం ఆపి చూడాలని సీఎంకు సవాల్
- మజ్లిస్ ఓట్ల కోసమే బీజేపీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం
- ఓటర్లను బెదిరిస్తున్నారంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు
- రాష్ట్రానిది కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమేనని వ్యాఖ్య

హైదరాబాద్, నవంబర్ 2, నిజం చెపుతాం: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి




చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగం. ఈ పథకంలో కేంద్రం కిలో బియ్యానికి రూ.42 భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి, పథకాన్ని ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే" అని స్పష్టం చేశారు. ఓటు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరించడంపై ఇప్పటికే బీజేపీ తరపున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మజ్లిస్ ఓట్లను దక్కించుకోవడానికే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అమలు చేస్తున్న ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలను బెదిరించేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో ఉప ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది.

## నింగిలోకి దూసుకెళ్లిన ఎల్వీఎమ్-3



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఖాతాలో మరో అద్భుత విజయం చేరింది. ఇస్రో ప్రయోగించిన అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం CMS-03ను మోసుకెళ్లిన LVM3-M5 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి నేడు (నవంబర్ 2) ఈ ప్రయోగం సజావుగా జరిగింది. చారిత్రాత్మక చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతం చేసిన LVM3 రాకెట్ సిరీస్‌లోనే ఈ ప్రయోగం చేపట్టడం విశేషం. CMS-03 ఉపగ్రహం బరువు సుమారు 4400 కిలోలు. భారత భూభాగం నుంచి జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి (GTO) ప్రయోగించిన అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం ఇదే కావడం గమనార్హం. ఈ మల్టీ-బ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం ద్వారా భారతదేశంతో పాటు విస్తారమైన సముద్ర ప్రాంతాలలో కమ్యూనికేషన్ సేవలను మరింత మెరుగుపరచనున్నారు. ఈ ప్రయోగం దేశీయ టెలికమ్యూనికేషన్, బ్రాడ్‌కాస్టింగ్ రంగాలకు గొప్ప ఊతాన్ని ఇవ్వనుంది. ఈ ప్రయోగానికి ఇస్రో శాస్త్రవేత్తలు పక్కా ప్రణాళికతో సిద్ధమయ్యారు. రాకెట్, ఉపగ్రహం అనుసంధాన ప్రక్రియను పూర్తి చేసి, అక్టోబర్ 26నే దానిని ప్రయోగ వేదికపైకి తరలించారు. ప్రయోగానికి ముందు అన్ని దశల పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి, నిర్దేశిత సమయంలో రాకెట్‌ను నింగిలోకి పంపారు. చంద్రయాన్-3 తర్వాత LVM3 రాకెట్ మరోసారి తన సత్తాను నిరూపించుకోవడంతో ఇస్రో శాస్త్రవేత్తలపై ప్రశంసల వర్షం కురుస్తోంది.

## దక్షిణాఫ్రికా టార్గెట్ 299



ఐసీసీ మహిళల ప్రపంచకప్ 2025 ఫైనల్‌లో భారత జట్టు అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తుదిపోరులో, టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీంతో, దక్షిణాఫ్రికా ముందు 299 పరుగుల కఠినమైన లక్ష్యాన్ని ఉంచింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన భారత ఓపెనర్లు స్మృతి మంధన, షఫాలీ వర్మ శుభారంభం అందించారు. ముఖ్యంగా షఫాలీ వర్మ (78 బంతుల్లో 87; 7 ఫోర్లు, 2 సిక్సర్లు) తనదైన శైలిలో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. స్మృతి మంధాన (58 బంతుల్లో 45) కూడా రాణించడంతో, తొలి వికెట్‌కు 104 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే, ఓపెనర్లు ఔటైన తర్వాత జెమీమా రోడ్రిగ్స్ (24), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (20) త్వరగానే పెవిలియన్ చేరారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన దీప్తి శర్మ (58 బంతుల్లో 58; 3 ఫోర్లు, 1 సిక్స్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుంది. చివర్లో వికెట్ కీపర్ రిచా ఘోష్ (24 బంతుల్లో 34; 3 ఫోర్లు, 2 సిక్సర్లు) వేగంగా పరుగులు సాధించి స్కోరు బోర్డును 300 పరుగుల సమీపానికి చేర్చింది. అయితే, ఇన్నింగ్స్ చివరి ఓవర్ ను విసిరిన డి క్లర్క్ పకడ్బందీగా బౌలింగ్ చేయడంతో 6 పరుగులే వచ్చాయి. దాంతో భారత్ 300 మార్కు దాటలేకపోయింది.దక్షిణాఫ్రికా బౌలర్లలో అయబొంగా ఖాకా మూడు కీలక వికెట్లు పడగొట్టింది. నాన్‌కులులెకో మ్లాబా, నడైన్ డి క్లర్క్, క్లో ట్రయాన్‌లకు తలో వికెట్ లభించింది. బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేసినప్పటికీ, భారత బ్యాటర్లు నిలకడగా పరుగులు రాబట్టడంతో సఫారీ జట్టు ముందు భారీ లక్ష్యం నిలిచింది.

## మేం కట్టాం.. మీరు కూలుస్తున్నారు

- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్
- 500 రోజుల్లో కేసీఆర్ సర్కార్ తిరిగి వస్తుంది
- బాధితులకు న్యాయం చేస్తుందని హామీ



హైదరాబాద్, నవంబర్ 2, నిజం చెపుతాం: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్ల కూల్చివేతలకు పాల్పడుతోందని, ఈ అన్యాయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో తనను దాటి బుల్డోజర్లు వెళ్లాలని సవాల్ విసిరిన రాహుల్ గాంధీ, తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చేపడుతున్న కూల్చివేతలపై కేటీఆర్ ఒక ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గతంలో ఢిల్లీలో మాట్లాడిన పాత వీడియో క్లిప్‌ను ప్రదర్శించారు. "ధనికులకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం" అనే నినాదంతో ఈ ప్రజెంటేషన్ సాగింది. ప్రభుత్వ చర్యల వల్ల నష్టపోయిన పలువురు బాధితులు కూడా ఈ సమావేశంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం రాజధానిలో అరాచకం సృష్టిస్తోందని, దీనివల్ల ఎంతోమంది నిరాశ్రయులవుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ధనికులను వదిలేసి, పేదలపైనే ప్రతాపం చూపిస్తోందని కేటీఆర్ విమర్శించారు. చెరువులను కబ్జా చేసి ఓ రెవెన్యూ మంత్రి ఇల్లు కట్టుకున్నారని, హిమాయత్ సాగర్ సమీపంలో మరో మంత్రి వివేక్ నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు కట్టుకున్నా హైడ్రా అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదని అన్నారు. "పేదలు కోర్టుకు వెళ్లే సమయం కూడా ఇవ్వకుండా ఇళ్లు కూల్చేస్తున్నారు. కానీ, సీఎం సోదరుడికి మాత్రం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే అవకాశం కల్పించారు. ఇదేనా మీ న్యాయం?" అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చెరువు మధ్యలో ఇల్లు కట్టినా నోటీసులు ఇచ్చే ధైర్యం కూడా హైడ్రాకు లేదని ఆయన ఎద్దేవా చేశారు.

గత పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణాలు జరిగాయని కేటీఆర్ గుర్తుచేశారు. "హైదరాబాద్‌లోనే లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించాం. వైట్‌హౌస్‌తో పోటీపడేలా సచివాలయం నిర్మించాం. దేశంలోనే అతిపెద్ద పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ప్రతి జిల్లాలో కలెక్టరేట్లు, భారీ సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేశాం. కానీ, ఈ రెండేళ్లలో రేవంత్ రెడ్డి సర్కార్ చేసింది కేవలం కూల్చివేతలే" అని ఆయన దుయ్యబట్టారు. కూల్చివేతల సందర్భంగా ఒక గర్భిణిని తోసేశారని, మూడు సంవత్సరాల చిన్నారి ఆకలితో అలమటించిందని చెబుతూ సంబంధిత ఫొటోలు, వీడియోలను ప్రదర్శించారు.

## మూడో టీ20లో భారత్ విజయం

- 187 పరుగుల భారీ లక్ష్యాన్ని 18.3 ఓవర్లలోనే ఛేదించిన భారత్
- 23 బంతుల్లో 49 పరుగులు చేసిన వాషింగ్టన్ సుందర్
- 5 వికెట్ల తేడాతో గెలిచి సత్తా చాటిన టీమిండియా



ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా అద్భుత విజయం సాధించింది. ఆసక్తికరంగా సాగిన ఈ పోరులో భారత్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 187 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వాషింగ్టన్ సుందర్ (23 బంతుల్లో 49 నాటౌట్) చెలరేగగా, జితేష్ శర్మ (13 బంతుల్లో 22 నాటౌట్) అతనికి చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి మెరుపులతో భారత్ మరో 9 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది.

హోబర్ట్‌లోని బెల్లెరైవ్ ఓవల్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. ఆరంభంలో వికెట్లు కోల్పోయి తడబడిన ఆసీస్‌ను టిమ్ డేవిడ్ (38 బంతుల్లో 74), మార్కస్ స్టోయినిస్ (39 బంతుల్లో 64) ఆదుకున్నారు. వీరిద్దరూ అద్భుతమైన హాఫ్ సెంచరీలతో జట్టుకు భారీ స్కోరు అందించారు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ 3 వికెట్లతో రాణించగా, వరుణ్ చక్రవర్తి రెండు వికెట్లు పడగొట్టాడు.

అనంతరం 187 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు మంచి ఆరంభం లభించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (25), శుభ్‌మన్ గిల్ (15) వేగంగా ఆడారు. ఆ తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (24), తిలక్ వర్మ (29), అక్షర్ పటేల్ (17) తమ వంతు సహకారం అందించారు. కీలక సమయంలో వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ ఆరో వికెట్‌కు అజేయంగా 43 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్ మూడు వికెట్లు తీసినప్పటికీ, మిగతా బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకోవడంతో ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. ఈ విజయంతో ఐదు మ్యాచ్ ల సిరీస్ ను భారత్ 1-1తో సమం చేసింది. ఇరు జట్ల మధ్య నాలుగో వన్డే నవంబరు 6న గోల్డ్ కోస్ట్ లో జరగనుంది.

## బోరబండలో కార్నర్ మీటింగుకు విశేష స్పందన




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం.
బోరబండ లో మీటింగ్ కు విశేష స్పందన ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి.
మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్(నవంబర్ 2 నిజం చెపుతాం):
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని కోరారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి బోరబండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు పొన్నం ప్రభాకర్ అజారుద్దీన్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మధుయాష్కి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శివారు కాలనీ వాసుల ఆందోళన

**ఎస్ టి పి (మురుగు నీరును శుద్ధి ప్లాంటు) ఏర్పాటు వద్దే వద్దు మద్దతు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 నిజం చెపుతాం:
ఉప్పల్ శివారు కాలనీలలో కొన్నిరోజులుగా ఉద్రిక్త వాతావ రణం నెలకొంది ఉప్పల్స్ కురుమనగర్ లక్ష్మీనర్సింహ్మా కాలనీల సమీపంలో చేస్తున్న మురుగు శుద్ధి ప్లాంట్ (ఎస్టీపీ) నిర్మా ణమే దీనికి ప్రధాన కారణం స్థానికులు ఎస్టీపీని తమ కాలనీల సమీపంలో ఏర్పాటు చేయొద్దని ఆందోళన చేస్తున్నారు ఇప్పటికే రకరకాల కాలు ష్యాలతో ఇబ్బంది పడుతున్నా మని వారు ఆందోళన వ్యక్తం చేశారు ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అక్కడికి వెళ్లి మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలవాసులు, ప్రజాప్రతిని ధులుగా మేం ఎవరం అభివృద్ధిని ఎస్టీపీ నిర్మాణాన్ని వ్యతిరే కించడం లేదు కాలనీలవాసుల ప్రయోజనం దృష్ట్యా మూసీ సమీపంలో నిర్మించాలని కోరుతున్నాం రకరకాల కాలుష్యంతో ఇప్పటికే కాలనీలవాసులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు దీనిని గుర్తించాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 275వ వారం బాబాసాహేబ్ కు ఘన నివాళి

**జ్ఞాన మాల సమర్పించిన రాపోలు రవి ఏసూరి బలపోచయ్య**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 నిజం చెపుతాం:
ఉప్పల్ జైభీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణిహారం కార్యక్రమంలో భాగంగా 275వ ఆదివారం ఉప్పల్లోని నాలెడ్జి పార్క్ లో గల బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంనకు ఉప్పల్ జై భీమ్ అసోసియేషన్ కోశాధికారి రాపోలు రవి ఉపాధ్యక్షులు ఏసూరి బాల పోచయ్య జ్ఞాన పూలమాలను సమర్పించారు.

## ఎల్లు హేమంత్ రెడ్డి అడ్వకేట్,అసోసియేట్స్ ఆఫీస్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 నిజం చెపుతాం:
ఈ సందర్భగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. న్యాయ వ్యవస్థలో ప్రజలకు న్యాయమైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు స్వామి, ఆకుల మహేందర్ చాంద్ పాషా, సూరాం శంకర్, జెట్ట కిషోర్, పవన్ నిర్వహకులు హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య ఎస్టిపి ఏర్పాటు వద్దన్న బిజెపి నాయకుడు మార్నేని ఫణీంద్ర



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 నిజం చెపుతాం:
ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ఉప్పల్ హిల్స్ కుర్మానగర్ లక్ష్మి నర్సింహ కాలనీ వాసుల నిరసన లో పాల్గొన్నారు. ఫణీంద్ర మాట్లాడుతు జన నివాస ప్రాంతాలకు సమీపంలో ఈ ఎస్ టి పి ప్రాజెక్ట్ పెడితే ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని జన వాసాల మధ్యలో నుండి వేరే లొకేషన్ కు ఈ ప్రాజెక్టును మార్చు కోవాలని అంటు కాలనీ ల ప్రజలకు మద్దతు గా నిలిచారు ఎస్ టి పి సమస్య ను ఎంపీ ఈటల రాజేంధర్ తో చర్చించడం జరిగింది బీజేపీ జెండా ప్రజలకు అండగా ఉంటుంది అని బరోసా ఇచ్చారు.

## గౌరవ డాక్టరేట్ పొందిన సందర్బంగ సన్మానం



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 02(నిజం చెపుతాం)
లిప్రముఖ సామాజిక సేవకర్త ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓంప్రకాష్ గారిని నారాయణఖేడ్ పట్టణం కారస్ గుత్తి రోడ్ నూతనంగా ప్రారంభించిన ఆర్ బి హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రమేష్ గారు, డాక్టర్ బాబులాల్ గారు, సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో నవీన్ గారు పాల్గొన్నారు.

## ఉప్పల్ బాగయత్తులో ఘనంగా లక్షద్వీపోత్సవం

**ఆదివారం రెండవ రోజు బాచుపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి అనుగ్రహభాషన**

**శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజన్ స్వామి పూజ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 నిజం చెపుతాం:
కార్తీక మాసం సందర్భంగా ఉప్పల్ భగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లక్షద్వీప ఉత్సవం కార్యక్రమము శనివారం ఘనంగా ప్రారంభమైంది శనివారం నుండి ఈనెల 5వ తేదీ బుధవారం వరకు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటలకు లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ బాగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి తెలిపారు వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న లక్షదీపోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆదివారం రెండవ రోజు సాయంత్రం రుద్రాభిషేకము లలిత సహస్రనామ పారాయణ దీపార్చన బాచేపల్లి సంతోష్ కుమార్ శాస్త్రిచే అనుగ్రహ భాషను శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామియే నవంబర్ మూడవ తేదీన అనుగ్రహ భాషను ఉంటుందని నిర్వాహకులు తెలిపారు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 3న జరిగే విద్య సంస్థల బంద్ కు (పిడిఎస్ యు) సంపూర్ణ మద్దతు




నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 02 ( నిజం చెపుతాం):
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో 8,500 కోట్ల స్కాలర్షిప్,రీయింబర్స్‌మెంట్ బకాయలను వెంటనే విడుదల చేయాలని( పి.డి.ఎస్.యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. ఈ నెల 3 నుండి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం చేపట్టిన విద్య సంస్థల బంద్ కు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది.
నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ " భగత్ సింగ్ నగర్ " భగత్ సింగ్ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెజార్టీ కళాశాలలు స్కాలర్షిప్,రియంబర్స్మెంట్ పై ఆధారపడి నడుస్తున్నవే , అలాంటి కళాశాలలో వేలాది మంది విద్యార్థులు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి విద్యని అభ్యసిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉన్నది. ఇప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 8,500 కోట్లు పెండింగ్లో ఉన్నవి నేటికి ప్రభుత్వం విడుదల చేయడం లేదు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే క్లియర్ చేస్తామని చెప్పిన ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు విప్పడం లేదంటే ప్రభుత్వ విద్యపై వారికి ఉన్న స్రవంతి ప్రేమను చూపిస్తున్న పరిస్థితి స్పష్టంగా అర్థం అవుతున్నది. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాక కళాశాలలో మూసి వేసుకునే పరిస్థితికి నెట్టబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ నెల 3 నుండి కళాశాలల యాజమాన్యం అసోసియేషన్ బంద్ కు పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించకుండా కళాశాలలపై విసిటింగ్ పేరుతో దాడులకు పూనుకోవడం సరైనది కాదు. నిధులు లేవంటూ లక్షల కోట్ల రూపాయలను పక్కదారి పట్టిస్తూ,విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ,పైసలు ఉన్నోడు చదువుకోవాలి పైసలు లేనోడు పనిచేసుకోవాలనే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం దిగివచ్చి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి,కళాశాలల యాజమాన్యం కు,పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో (పి.డి.ఎస్. యు) జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ,జిల్లా కోశాధికారి మహేష్ జిల్లా నాయకులు సురేష్ ,నాయకులు మైపాల్, మణికంఠ ,గురు రాజు తోపాటు తదితదారులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి




ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 02 (నిజం చెపుతాం):
మహబూబ్ నగర్ నగరంలోని వీరన్న పేట లో గల హెచ్ఎన్ ఫంక్షన్ హాల్‌లో మోషన్ ఈ అజార్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపును గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. "ఉచితంగా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయమని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం కూడా వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఆయన చెప్పారు. గతంలో కంటే కూడా మెరుగైన వైద్యం ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం పైన దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఏదైనా ఆపత్కాలంలో ఉపయోగపడేలా తప్పకుండా మెడికల్ ఇన్సూరెన్స్ తీసుకోవడం ప్రతి కుటుంబం కర్తవ్యంగా భావించాలి," అని అన్నారు. మెడికల్ క్యాంపులో సేవలు అందించిన వైద్యులకు ఎమ్మెల్యే ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, మోసిన్, హాజి, చిన్న వీరభద్రయ్య, అంజయ్య వివిధ ఆసుపత్రుల వైద్యులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నవారు.

## ధ్యానం ప్రయోజనం ప్రతి ఒక్కరికి చేరాలి




-ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 02 (నిజం చెపుతాం):
ధ్యానం ద్వారా కలిగే ఆధ్యాత్మిక, మానసిక ప్రయోజనాలు ప్రతి ఇంటికీ చేరాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హన్వాడ మండలం దాచక్ పల్లి గ్రామంలోని మహేశా పిరమిడ్ ధ్యాన కేంద్రం 13వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నో గ్రామాల్లో ధ్యానం ప్రాచుర్యం ఇంకా పూర్తిస్థాయిలో జరగలేదని, అందువల్ల ధ్యానం ప్రయోజనాలను ప్రజల్లో మరింతగా విస్తరించాలని అన్నారు. పిల్లల్లో ఏకాగ్రత, మంచి ప్రవర్తన, సానుకూల దృక్పథం పెంపొందేందుకు ధ్యానం కీలకమని, సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉన్న ఈ కాలంలో పిల్లల మనస్సును ప్రశాంతంగా ఉంచేందుకు ధ్యానం తప్పనిసరి సాధనగా మారిందని చెప్పారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల అనుమతితో ధ్యాన కార్యక్రమాలు నిర్వహించండి, ఇది కేవలం రూపకల్పన కాకుండా నిజమైన భక్తి, ఆత్మీయత, సేవభావంతో జరిగితేనే ఫలితాలు దక్కుతాయని సూచించారు. మనసును నియంత్రించగలిగితే సగం సమస్యలు స్వయంగానే పరిష్కారమవుతాయి. ధ్యానం అలవాటు చేసుకున్న పిల్లలు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారు. ఇది రాబోయే తరాలకు అందించగలిగే గొప్ప బహుమతి" అని ఎమ్మెల్యే గారు అన్నారు. ధ్యానం ప్రాధాన్యతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్తులో అధికారిక సిలబస్‌లో చేర్చే దిశగా కృషి చేస్తామని, దీనిలో పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.పీ. వెంకటేష్, బుద్దారం సుధాకర్ రెడ్డి, వేముల కృష్ణయ్య, టంకర కృష్ణయ్య యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వి. మహేందర్ యాదిరెడ్డి, మహేశా పిరమిడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం..

**టిఆర్ఎస్ నాయకులు వెంకటపతి రాజు ఆధ్వర్యంలో 100 మంది యువకులు బిజెపిలో చేరిక**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 02 (నిజం చెపుతాం):
నేడు బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ నాయకత్వంలో ఏదుల మండలం చెన్నారం గ్రామ టిఆర్ఎస్ నాయకులు వెంకటపతి రాజు ఆధ్వర్యంలో చెన్నారం, చీర్కపల్లి,గొల్లపల్లి నుండి వందమంది టిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు చేతుల మీదుగా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు మాట్లాడుతూ పదేళ్ల టిఆర్ఎస్ పాలన రెండేళ్ల కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో అభివృద్ధికి ఆకర్షితులై బిజెపిలో చేరడం జరుగుతుందని నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలందరూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగిరే వేసే విధంగా కష్టపడాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ నాయకత్వంలో జల్ కాంగ్రెస్ బిఆర్ఎస్ ల నుంచి జోరుగా బిజెపిలోకి వలసలు కొనసాగుతున్నాయని రాబోయే స్థానిక ఎన్నికల్లో అదేవిధంగా శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో భారతీయ జనతా పార్టీ గెలిచే మొదటి స్థానం వనపర్తి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నాయకత్వంలో ఈ మధ్యకాలంలో ఏదుల మండలంలో వందమంది కార్యకర్తలు రేవల్లి మండలంలో వందలాదిమంది నేడు ఏదుల మండలంలో వెంకటపతి రాజు నాయకత్వంలో వందలాదిమంది చేరారని రాబోయే రోజుల్లో అనేకమంది బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర అధ్యక్షులు ఆశీస్సులతో వనపర్తి గడ్డపై బీజేపీ జెండా ఎగరవేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి.అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మంటేపల్లి పురుషోత్తం రెడ్డి కేతూరి బుడ్డన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి మనివర్ధన్ సాగర్ ఏదుల రేవల్లి మండల అధ్యక్షులు రాము యాదవ్ బాలునాయక్ కొమ్ము శీను పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో జ్ఞానేశ్వర్ రావు జాజిమొగ్గ, పర్వతాలు, బంకల శృతిక,కుమ్మరి భాస్కర్, నర్సింగ్ రావు,చంద్రశేఖర్ శెట్టి, నర్సింహా రెడ్డి, శివకుమార్,పాత రవి,పెద్దూరు కృష్ణ, రమేష్, వెంకట్ రెడ్డి, రామకృష్ణ, రమేష్ యాదవ్, సూరి, రవి నాయక్, ఖాజా భాయ్, చంద్రశేఖర్, అలీ కరుణాకర్, నిఖిల్,వరుణ్, భానుతేజ, సాయి తేజ, దొడ్ల స్వామి,భాను సందీప్ తదితరులు.

## కాంపౌండ్ వాల్ లేకపోవడంతో బీసీ హాస్టల్లో విషపూరితమైన సర్పాలు



ఊర్కొండ నవంబర్ 2 నిజం చెపుతాం:
నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో బీసీ హాస్టల్ లో విషపూరితమైన పాములకు స్థావరంగా మారింది పే అధికారుల. జిల్లా కలెక్టర్ స్పందించి కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల పాములకు ఇతర సర్పాలు రావడం జరుగుతుంది అని ఊరుకొండ పేట బీసీ హాస్టల్ విద్యార్థులకు తెలిపారు పై అధికారులు స్పందించి వెంబడే కాంపౌండ్ వాల్. బాత్రూం లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది కరంగా మారిందని వెంబడి స్పందించి నిర్మించగలరని విద్యార్థులు తెలిపారు.

## ఉప్పల్ నోటిఫైడ్ మున్సిపల్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీస్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్, నవంబర్ 2 నిజం చెపుతాం:
ఉప్పల్ పారిశ్రామిక ప్రగతికి తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ నోటిఫైడ్ మున్సిపల్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీస్ సొసైటీ చైర్మన్ శివకుమార్ పేర్కొన్నారు ఉప్పల్ ఐలా కార్యాలయంలో శనివారం కొత్త కమిటీ నేతలు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధికి పాటుపడుతూ పారిశ్రామిక రంగం పురోగతికి పనిచేస్తామని అన్నారు కార్యవర్గం సహకారంతో పారిశ్రామికవేత్తల సమన్వయంతో పని చేస్తామని చెప్పారు ఉప్పల్ పారిశ్రామిక అభ్యున్నతికి తమ కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కార్యదర్శి సి సత్యనారాయణ తెలిపారు అధికారులు పారిశ్రామికవేత్తల సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ అనురాధ ఎన్నికల అధికారి స్రవంతి కమిషనర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు ఉప్పల్ నోటిఫైడ్ మున్సిపల్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీస్ సొసైటీ ఆఫ్ ఐపి ఉప్పల్ కార్యవర్గం ఎన్నిక అయింది ఈ మేరకు శనివారం కార్యవర్గం కమిటీని ప్రకటించారు సొసైటీ చైర్మన్ టి శివకుమార్ వైస్ చైర్మన్ ఎల్ వెంకటరెడ్డి సెక్రటరీగా సి సత్యనారాయణ కోశాధికారిగా మనోజ్ కుమార్ అగర్వాల్ జాయింట్ సెక్రటరీగా కే గోపాల్ రావు ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా జి సురేష్ బాబు హరిప్రసాద్ రాజేష్ కుమార్ హితేష్ జితేన్ కుమార్ నయీముద్దీన్ రాంప్రసాద్ డిఎస్ శ్రీనివాస్ తదితరులు ఎన్నికయ్యారు కొత్త కమిటీ నేతలను పలువురు సత్కరించారు.

## రామంతపూర్ ఇంద్రనగర్ మెట్ల గల్లీకి మోక్షం

**సీసీ రోడ్డుకు 30 లక్షలు సాంక్షన్ చేయించిన ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్,నవంబర్ 2 నిజం చెపుతాం:
-రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం రామంతపూర్ ఇంద్రానగర్ మెట్ల గల్లికి మోక్షం ఎన్నో ఏళ్ల నుంచి రోడ్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున సమస్య గురించి పరమేశ్వర్ రెడ్డి కి తెలియజేసిన ఇంద్ర నగర్ కాలనీవాసులు వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి 30 లక్ష రూపాయలు సి సి రోడ్డు సాంక్షన్ చేయించినందుకు ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఇంద్రనగర్ కాలనీవాసులు కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫిక్ రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఆదినారాయణ గౌడ్ వెంకటేష్ సత్యనారాయణ రాపోలు రాములు గొంగిడి శ్రీకాంత్ పూస బాలరాజ్ పూస మల్లికార్జున్ షరీఫ్ బాయ్ గాయత్రి గౌడ్ అంబికా శోభ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ రాజిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెస్త భాస్కర్ గరిక సుధాకర్ అశోక్ సూర్య ఐకాన్ స్వామి సాయి బాలు ముత్యాల బాబు శగా శ్రీధర్ విజయ్ అరుణ్ సాయి విశాల్ స్టార్ అశోక్ మైనార్టీ స్టేట్ నాయకులు మహమ్మద్ నయీమ్ అబ్దుల్ మతిన్ తోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారం లో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం**
**ప్రచారం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్, నవంబర్ 2 నిజం చెపుతాం:
జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు కోసం ఆదివారము విస్తృత స్థాయిలో ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్, మేడ్చల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్,బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, వివిధ మున్సిపల్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి,సాయిపేట శ్రీనివాస్, వెంకటేశం, ముప్పు రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ విజయం కోసం స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపగలిగేది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారునవీన్ యాదవ్ విజయాన్ని సాధించి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయడం తమ లక్ష్యమని పార్టీ నాయకులు తెలిపారు. ప్రజల్లో విశేష స్పందన లభిస్తున్నదని బై ఎలక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధిస్తారని వారు నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగాచారి, పాండురంగారెడ్డి, సోమయ్య, సతీష్, మహేష్ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూసి నదిపై నిర్మిస్తున్న భవనాలను సందర్శించిన బీఆర్ఎస్ నేతలు

పేదల పట్ల ఒకలా ధనవంతుల పట్ల మరొకల వ్యవహరించడమేనా హైడ్రా గొప్పతనం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్, నవంబర్ 2 నిజం చెపుతాం:

మూసీ నదిపై నిర్మిస్తున్న భవనాలను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కార్తీక్ రెడ్డి హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినడమే కాకుండా ఎంతో మంది ఎన్నో ఏళ్లుగా కష్టపడి సంపాదించి కట్టుకున్న ఇళ్లను కులగొట్టి పేద ప్రజల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. నార్సింగ్ లోని మూసినది పై నిర్మిస్తున్న భవనాలను బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారిపట్ల ధనవంతులు పట్ల ఒకేలాగ వ్యవహరించాల్సిన హైడ్రా పేదవారి ఇళ్లను కులగోడుతూ,మూసీ నదిపై నిర్మిస్తున్నాన ఇలాంటి భారీ భవనాల జోలికి వెళ్లకుండా ఉండడం పట్ల ప్రభుత్వ వైఖరి అర్థమవుతుందని ఇది కేవలం పేదవారి ఇల్లు కూలగొట్టి పెద్దవాల నుండి డబ్బులు దండుకోవడానికి రేవంత్ రెడ్డి హైడ్రాను తెచ్చారని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.

## బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మాద్గుల నవంబర్ 02(నిజం చెపుతాం): మండల పరిధిలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన బుర్రి గిరి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయనతో పాటు చదువుకున్న 2000-2001 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బాల్యమిత్రులు సమకూర్చిన 21 వేల రూపాయలను కళ్ళు తిరుపతి రెడ్డి ద్వారా మృతుని భార్య సువర్ణకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, రమేష్, సురేష్,సంతోష్,నరేష్,సరిత, విజయ తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్

మధిర చరిత్రపై డాక్టర్ ది ఓ ప్రత్యేక రాజకీయ ప్రస్థానం..
సుమారు 40 సంవత్సరాలు రాజకీయ జీవితం ప్రజాసేవ కి కాంకితం..
నిడారంబరుడు...ఆత్మీయులు... అందరివాడు..
ఆపద్బాంధవుడు...
డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవీ అరుణ్
మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం





మధిర అక్టోబర్ 2 నిజం చెపుతాం: మధిర గడ్డపై.. మధిర చరిత్రలో ఆయనది ఒక చరిత్ర మధిర ప్రాంత ప్రజలు గొప్పగా పిలుచుకునే పేరు డాక్టర్ లి ఆయనే మన ఆపద్బాంధవుడు అందరివాడు ఆత్మీయులు ప్రజాసేవకు తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దర్శనికులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం. సుమారు 1987 నుండి వారు రాజకీయ జీవితాన్ని ప్రారంభించి మధిర పట్టణంలో ప్రజా వైద్యశాల పేరుతో ప్రజలకు సేవ చేసేందుకు ఓ ఆస్పటల్ ఏర్పాటు చేసి ఆ రోజుల్లో ప్రాణదాతగా పేరుగాయించి ఇటు రాజకీయంలోనూ అటు ప్రజాసేవలోనూ వారి జీవిత ప్రస్థానాన్ని సాగిస్తూ మధిర గ్రామ సర్పంచ్ గా..మార్కెట్ కమిటీ చైర్మన్గా.. విజయవాడ కనకదుర్గ పాలకమండలి సభ్యులుగా.. టిడిపి రాష్ట్ర నాయకులుగా.. సుమారు 40 సంవత్సరాలు పాటు ప్రజా జీవితంలో అలుపెరగని నాయకుడిగా వారి వయసును కూడా లెక్కచేయకుండా వర్ధిల్లుతున్న డాక్టర్ వాసిరెడ్డి రామనాథం 85 పుట్టినరోజు సందర్భంగా ఆదివారం టిడిపి కార్యాలయంలో ఘనంగా మధిర నియోజకవర్గ కార్యకర్తల, నాయకుల ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిమధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు జివి, అరుణ్ పాల్గొని డాక్టర్ వాసిరెడ్డి రామనాథన్ కి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చ అందజేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ నా మీద ప్రేమతో ప్రత్యేకంగా వచ్చి నాకు శుభాకాంక్షలు తెలియజేసిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి ప్రెస్ క్లబ్ కార్యదర్శి అరుణ్ కుమార్ కి స్వీటు తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉప కోశాధికారి శ్రీధర్ కార్యవర్గ సభ్యులు వేల్పుల పవన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక వన ఆరాధన మహోత్సవం



బోనకల్,నవంబర్ 2: నిజం చెపుతాం:
కార్తీక మాసంలో పూజలు,వన భోజనాలతో పుణ్యఫలం దక్కుతుందని ఆర్యవైశ్య మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారి పక్కన గల మామిడి తోటలో ఆర్యవైశ్య వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి శ్రీ రామచంద్రరావు, చింతకాని మండలం ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు నాగుబండి వెంకటనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య కులస్తులు అన్నిరంగాల్లో ఆర్థికంగా ఉన్నవారే అధికంగా ఉన్నారని, అంతా ఐక్యమత్యంగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఐక్యమత్యంగా ఉంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. అంతకుముందు వనంలో ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి కి వ్రతము చేసి ఉసిరి చెట్టుకి ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ జర్నలిస్ట్ తేనె వెంకటేశ్వర్లు ను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించారు,అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఉసిరి చెట్టును నాటారు,ఈ సందర్భంగా చిన్నపిల్లలు,మహిళలు ఆధ్వర్యంలో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గుర్రం పూర్ణయ్య,పల్లపోతుల గోపి,రంగా జనార్ధన్,చెన్నా సుధీర్,మిర్యాల రవి,తెల్లాకుల శ్రీనివాసరావు,కలవల బాబు,కొనతాలపల్లి నాగేశ్వరరావు,కటకం శ్రీనివాసరావు,బచ్చు వెంకటేశ్వరరావు తదితరులు ఆర్య సంఘం సభ్యులు ఉన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా కేసులు నమోదు




-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 02 (నిజం చెపుతాం): వనపర్తి జిల్లా బాల్య వివాహాలు చేస్తే అందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరి పై చట్టరీత్య కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. అమ్మాయిలు 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యే వరకు వారిని ఖచ్చితంగా చదివించాలని, చదువులు పూర్తి అయ్యక తనంతట తాను నిర్ణయాలు తీసుకొనే దశకు వచ్చినపుడు సంతోషంగా వివాహం జరిపించుకోవచ్చని అలాకాకుండ 18 సంవత్సరాల లోపే పెళ్ళి చేస్తే అందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారంగా అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయస్సు నిండకుండా పెళ్లి చేస్తే చట్టరీత్యా నేరం అవుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం బాల్య వివాహానికి అనుమతినిచ్చినా, ప్రోత్సహించిన, వివాహాన్ని నిర్వహించినా, బాల్య వివాహానికి హాజరైన వారందరినీ నిందితులు గానే పరిగణింపబడతారు. ఇట్టి నేరానికి బాల్యవివాహ నిషేధ చట్టం 2006 సెక్షన్స్ 9,10,11(1) మరియు 13(10) ప్రకారం గరిష్టంగా" 2 సంవత్సరాల "జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా" లేదా రెండు విధించబడతాయి మరియు ఇది "నాన్ బెయిలబుల్ నేరమనీ తెలియజేశారు. బాల్య వివాహాలను అరికట్టడానికి చట్టం ప్రకారం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ జిల్లాస్థాయిలో-జిల్లా కలెక్టర్,డివిజనల్ స్థాయిలో-ఆర్డీవో సబ్ కలెక్టర్,ప్రాజెక్టు స్థాయిలో సిడిపిఓ,మండల స్థాయిలో-తహసిల్దార్,సెక్టార్ స్థాయిలో సూపర్వైజర్,గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి వీఆర్వో బాలల వివాహ నిషేధ అధికారులు (సి.ఎం.పి.వో) చైల్డ్ మ్యారేజ్ ప్రోహిబిషన్ ఆఫీసర్స్ గా వ్యవహరిస్తారని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిపించడానికి ప్రయత్నం చేసినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా చైల్డ్ లైన్ 1098 లేదా 100 పోలీస్ కు ఫోన్ చేసి తెలియచేయాలని సూచించారు. ఇటీవల ఘనపూర్ మండలం,వెంకటం పల్లి గ్రామంలో బాల్య వివాహాన్ని అడ్డుకొని అమ్మాయి, అబ్బాయి తల్లిదండ్రుల పైన, ఫంక్షన్ హాల్ యజమాని పైన, పెళ్ళిచేయడానికి వచ్చిన పూజారి పైన సైతం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, కుల పెద్దలు,పూజారులు ప్రతి ఒక్కరు బాల్య వివాహాలకు మద్దతు ఇవ్వవద్దని, చట్టాన్ని అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేసి ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## టిఆర్ఎస్ ( డి) ఆధ్వర్యంలోప్రజా చైతన్య పాదయాత్ర

ఫిబ్రవరి ఒకటవ తారీఖు నుండి ప్రారంభం
టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ




భద్రాచలం నవంబర్ 2 (నిజం చెపుతాం న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవడానికి టిఆర్ఎస్ (డి) ఆధ్వర్యంలో చేపట్టే పాదయాత్రకు ప్రజా చైతన్య పాదయాత్రగా శ్రీకారం చుట్టడం జరిగింది ప్రతి ఉమ్మడి జిల్లాకు పది రోజుల చొప్పున టైం కేటాయిస్తూ 1200 కిలోమీటర్ల మేరకు పాదయాత్రను నిర్ణయించడం జరిగిందిప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా రైతులను నేరుగా కలిసి, వారి పంట పొలాలను సందర్శించి వారి కష్టనష్టాలను తెలుసుకోవడం జరుగుతుంది. మహిళలను నేరుగా కలిసి వారి యొక్క సాధక బాధలను తెలుసుకోవడం జరుగుతుంది. నిరుద్యోగులను నేరుగా కలుసుకొని వారి ఉపాధి అవకాశాలు గూర్చి చర్చించడం జరుగుతుంది విద్యాపరంగా, ఆరోగ్యపరంగా, ఉపాధి కల్పనా పరంగా అన్ని సమస్యలను క్రోడీకరించి తెలంగాణ ప్రజలకు రాబోయే కాలంలో న్యాయము జరిగే విధంగా ప్రణాళికను సిద్ధం చేస్తాంఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచిత గృహ నిర్మాణం, ఉద్యోగ అవకాశాల కల్పన, రైతు రక్షణ, మహిళా సంఘాలు, పెన్షన్స్ సౌకర్యం, జయశంకర్ క్యాంటీన్ లు, ఉచితరేషన్, పెళ్ళికానుక, అమ్మ దీవెన, తెలంగాణ ఉద్యమకారుల బోర్డు, మహిళా సంక్షేమం, దీపం పథకం, ప్రమాద బీమా వంటి పథకాలను తెలంగాణ ప్రజలకు వివరిస్తూ ప్రజా చైతన్య పాదయాత్ర ముందుకు కొనసాగుతుందని పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు. తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలను నేరుగా కలిసి వారి అన్ని సమస్యలను తెలుసుకొని మా మేనిఫెస్టోలో అదనంగా యాడ్ చేయడం జరుగుతుంది. నీటి పారుదల ప్రాజెక్టులను నేరుగా సందర్శిస్తాం. మార్కెట్ యార్డ్లను నేరుగా సంప్రదిస్తాం. ప్రభుత్వ హాస్పిటల్స్ను నేరుగా సందర్శిస్తాం. ప్రభుత్వ స్కూళ్లలో హాస్టల్స్ ను నేరుగా సందర్శిస్తాం. రైతులతో భేటీలు ఏర్పాటు చేస్తాం. వివిధ యూనివర్సిటీలలో చదువుతున్న విద్యార్థి నాయకులతో భేటీలు ఏర్పాటు చేస్తాం. ఉపాధ్యాయ సంఘాలతో, ఎస్సీ ఎస్టీ బీసీ కుల సంఘాలతో నేరుగా సమావేశమై అందరినీ కలుస్తూ, అందర్నీ చైతన్య పరుస్తూ సాగే పాదయాత్ర ప్రజా చైతన్య పాదయాత్రగా ముందుకు సాగుతుందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారుఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు కుమ్మరి బాలరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి పూనేమ్ సీత, రాష్ట్ర కమిటీ సభ్యులు పార్వతి, పాల్వంచ డివిజన్ ప్రెసిడెంట్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడులు చేయడం హెయమైన చర్య

ప్రజాస్వామ్యంలో పార్టీ కార్యాలయల పై దాడులు ఏమిటి లిపార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి.
అన్యాయంగా ఆక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి



భద్రాచలం నవంబర్ 2(నిజంచెపుతాం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మణుగూరు మండలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ కౌన్సిల్ చేసి. పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు కరెక్ట్ కాదని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ మణుగూరు మండల పార్టీ కార్యాలయం కు సంబంధించిన అన్ని పత్రాలు రేగా కాంతారావు, పేరు మీద ఉన్నాయని, దానికి సంబంధించిన ఇంటి పన్ను మిగతా పత్రాలు రేగా కాంతారావు,పేరు మీద ఉన్నప్పటికీ చట్ట ప్రకారం అన్ని అనుమతులు ఆయనకు ఉన్నప్పటికీ చట్టాన్ని అతిక్రమించి దాడి చేసి పార్టీ కార్యాలయాన్నిస్వాధీనపరచుకోవడం కాంగ్రెస్ పార్టీ నైజానికి నిదర్శమని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో మణుగూరు మండలానికి సంబంధించిన పార్టీ కార్యకర్తలు నాయకులు ఎన్నికల ప్రచారంలో ఉండగా ఎవరూ లేని సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దౌర్జన్యం చేసి పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి దాడి చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కోకానమీందరు రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు బత్తుల నరసింహులు, కల్లూరి శ్రీరాములు,అంబటి కర్ర కృష్ణ, అయినాల రామకృష్ణ, బాడిశ నాగరాజు, సతీష్, కాపుల సూరిబాబు, ఆకోజు పృధ్వి, రావూరి రవి కిరణ్, బద్ది బాబి,రమేష్, కొలిపాక శివ, కావూరి సీతామహాలక్ష్మి, తెల్లం కామేశ్వరి, ఏలూరి ప్రియాంక, తదితరులు ఉన్నారు.

## మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆస్తి తిరిగి స్వాధీనం కార్యకర్తల విజయోత్సవం- పొదెం



భద్రాచలం నవంబర్ 2(నిజం చెపుతాం న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కాంగ్రెస్ పార్టీ ఆఫీస్,మణుగూరుపార్టీ కార్యకర్తల ఆస్తి కబ్జాదారుల వద్ద నుండి తిరిగి కాంగ్రెస్ ఆధీనంలోకి రావడం పార్టీకి ఒక శుభపరిణామం అని తెలిపారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్వాధీనం చేసుకున్న పార్టీ కార్యాలయానికి కార్యకర్తలతో కలిసి వెళ్లిన సందర్భంగాడీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ"డీసీసీ అధ్యక్షులుగా నేను,పినపాక ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు,పినపాక-మణుగూరు కాంగ్రెస్ కార్యకర్తలకు,నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం, అని తెలిపారు. ఆదివారంపినపాక నియోజకవర్గంలోని మణుగూరులో చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీగా బయలుదేరి,గతంలో బిఆర్ఎస్ పార్టీ భవనంగా మార్చబడిన ఇందిరా భవన్‌ను తిరిగి కాంగ్రెస్ కార్యాలయంగా స్వాధీనం చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీని విడిచిన అనంతరం,కాంగ్రెస్ పార్టీ ప్రతీకగా ఉన్న ఇందిరా భవన్‌ను బిఆర్ఎస్ భవన్‌గా మార్చి, జెండాలు, ఫర్నిచర్, బోర్డులు మార్పు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ అన్యాయానికి ముగింపు పలుకుతూ,కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి బిఆర్ఎస్ పార్టీ గుర్తులు తొలగించి, కాంగ్రెస్ జెండాను తిరిగి ఎగురవేశారు. కాంగ్రెస్ నాయకత్వం, త్యాగం చేసిన కార్యకర్తల కృషి ఫలితంగా ఇందిరా భవన్ తిరిగి కాంగ్రెస్ పతాకం కిందకి వచ్చింది- పొదెం. గతంలో సీఎల్పీ లీడర్ గా భట్టి విక్రమార్కమరియు నా నేతృత్వంలో కాంగ్రెస్ భవనాన్ని స్వాధీనం చేసుకోవడానికి వెళ్లినప్పుడు, టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని అడ్డుకున్న విషయం కార్యకర్తలకు, నాయకులకు సుపరిచితం. ఆనాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మణుగూరు పర్యటన సందర్భంగా,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కార్యకర్తల కృషితో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. ఆదివారం ఆ మాటను నిజం చేస్తూ, కార్యకర్తల త్యాగం, పట్టుదల ఫలించింది. ఇది కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవం తిరిగి గెలిచిన క్షణం. కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రజల గుండెల్లో స్థానం సంపాదిస్తోంది. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు -కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారు.

## మృతుని కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం



మాడ్గుల,నవంబర్ 02(నిజం చెపుతాం):మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామపంచాయతీలోని చౌటకుంట తండాకు చెందిన పంత్య నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం నర్సంపల్లి తాజా మాజీ సర్పంచ్ హనుమ నాయక్ ద్వారా తెలుసుకున్న ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం తండా నాయకులతో కలిసి తాజా మాజీ సర్పంచ్ హనుమ నాయక్ రాథోడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నేనావత్ దసురు నాయక్, నేనావత్ పాండు నాయక్, బాలాజీ నాయక్, భద్రు నాయక్, వాల్య నాయక్,నేనావత్ పాండు నాయక్,శ్యామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో ఉద్రిక్తత




మహిళా కానిస్టేబుల్ జుట్టు పట్టి ఈడ్చుకుని కొట్టిన విద్యార్థినిలు

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నవంబర్ 2 (నిజం చెపుతాం)బీ పట్టణ శివారులో నిర్వహిస్తున్న నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినిల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. కమ్మదనం వద్ద ఓ భవనంలో కొనసాగుతున్న ఈ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ప్రిన్సిపల్ అక్రమాలు వేధింపులపై గళం ఎత్తి మెరుపు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆదివారం కావడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున కళాశాల భవనం నుండి రోడ్లపైకి వచ్చారు. అయితే ఈ క్రమంలో పట్టణ చౌరస్తాకు చేరుకున్న విద్యార్థినిలు ధర్నా చేస్తున్న సమయంలో పోలీసులు ఆందోళన విరమింప చేయడానికి బలవంతంగా విద్యార్థినీలను అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో విద్యార్థినిలతో ఓ మహిళా కానిస్టేబుల్ వాగ్వివాదానికి దిగారు. ఇంతలో ఓ విద్యార్థినిపై చేయి చేసుకోవడం చూసి మిగతా విద్యార్థులు ఆగ్రహానికి గురై తమనె కొడతారా అంటూ మహిళా కానిస్టేబుల్ జుట్టు పట్టుకొని ఈడ్చుకుని చితకబాదారు. ఈ ఘటనకు అందరూ నిశ్చేస్తులై పోయారు. న్యాయం చేయమని రోడ్డుపైకి వస్తే మమ్మల్ని కొడతారా అంటూ విద్యార్థులు నిలదీశారు. ఒకరిపై చేయి చేసుకున్న ఎవరిని విడిచిపెట్టబోమని విద్యార్థినిలు తీవ్రంగా పోలీసులను హెచ్చరించారు. ఈ క్రమంలో పోలీసులు విద్యార్థినిలను బలవంతంగా కొంతమందిని పోలీసు వాహనంలోకించుకొని వెళ్లిపోయారు. మహిళా సిబ్బంది సరిగ్గా సంఖ్య లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదురయ్యాయి.

## దాతల సహకారం మరువలేం



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మి...

తలకొండపల్లి నవంబర్ 02( నిజం చెపుతాం): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి దాతల సహకారం మరువలేం అని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మి అన్నారు. దివంగత కొత్త నరసింహులు-ఈశ్వరమ్మ, కొత్త రామలింగయ్య -కమలమ్మ జ్ఞాపకార్థంగా 15 లక్షల వ్యాయం తో నిర్మించిన అదనపు గదులను వారి కుటుంబ సభ్యులు వాణి రామకృష్ణ,శివకుమార్, రాఘవేందర్ ల సహకారంతో నిర్మించిన అదనపు గదులను పాఠశాల చైర్మన్ పేరుమండ్ల లలితమ్మ తో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాఠశాల అదనపు గదుల నిర్మాణ దాతలు మాట్లాడుతూ పుట్టిన గడ్డకు తమ రుణం తీర్చుకునే విధంగా పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యవంతంగా అదనపు గదులు సొంత ఖర్చులతో నిర్మించామని వారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి అమెరికాలో స్థిరపడడం తమకు గర్వంగా ఉందని వారన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వారు అన్నారు. విద్యార్థులు పాఠశాలలోని వసతులను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్టు పాఠశాల చైర్మన్ తెలిపారు.

## వైన్, బెల్ట్ షాపులు పెట్టొద్దంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు




భద్రాచలం నవంబర్ 2(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏకు ఎదురుగా ఉన్న వైఎస్సార్ నగర్ సమీపంలో వైన్ షాపులు, బెల్ట్ షాపులు పెట్టొద్దంటూ ఆదివారం ఫ్లెక్సీలు వెలిశాయి. ఈ ప్రాంతంలో బడి, గుడి, ట్రైబల్ మ్యూజియం తదితర ప్రధానమైనవి ఉన్న నేపథ్యంలో భక్తులు, విద్యార్థినీ విద్యార్థులు,పర్యాటకులు నిత్యం సంచరించే ప్రాంతంలో వైన్ షాపులు,బెల్ట్ షాపులను నివారించాలని స్థానికులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దయచేసి వ్యాపారులు మానవతా దృక్పథంతో ఆలోచించాలని వారు కోరారు. అధికారులు కూడా ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ నగరవాసులు నినదిస్తున్నారు.

## సీజనల్ వ్యాధులపై ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు అవగాహన...




కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, నవంబర్ 2 (నిజం ప్రతినిధి):

కాకినాడ రూరల్ వాకలపూడి గ్రామంలో మోహన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సీజనల్ వ్యాధులు మరియు టైఫాయిడ్, మలేరియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ రూరల్ మోహన్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు సీజనల్ వ్యాధులు గురించి కాలం మార్పు సమయంలో సంభవించే వ్యాధులు గురించి అనగా టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు గురించి వాకలపూడి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోహన్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి విభాగం, కళాశాల ప్రిన్సిపల్ రాంబాబు మరియు ఎన్ ఎస్ ఎస్. పిఓ. కె. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ గేట్ వే కరపత్రాన్ని విడుదల చేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ,నవంబర్ 2..నిజం చెపుతాం న్యూస్:ప్రతిభావంతులైన టెన్త్ విద్యార్థులను దత్తత తీసుకుని వారికి ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత ఇంటర్ విద్య అందజేసే ఉద్దేశంతో రూపొందించిన "మోడరన్ గేట్ వే -2026-27 "కరపత్రాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం రామచంద్రపురం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలో మట్టిలో మాణిక్యాల వంటి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు ప్రయత్నం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్ తో కూడిన ఉచిత ఇంటర్ విద్య అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ.... పేదరికం చదువుకు ఆటంకం కారాదనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్ తో కూడిన ఉచిత ఇంటర్ విద్య అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్ పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు చేస్తు బిల్డింగ్ పై నుండి పడిన కూలి మృతి...



డిప్యూటీ సీఎం భవన నిర్మాణ కార్మికులకు భరోసాగా సంక్షేమ బోర్డును పున ప్రారంభించాలి

కాకినాడ, నవంబర్ 2 (నిజం ప్రతినిధి ):భవన నిర్మాణ కార్మిక సభ్యుడైన కోరాడ కొండ రాజులు ఎప్పట్లాగే శుక్రవారం ఉదయం డైరీ ఫారం సెంటర్లో మొదట వీధిలో రెండంతస్తుల బిల్డింగ్ నిర్మాణంలో సెంట్రింగ్ పనులు చేస్తుండ గా పైనుండి కిందపడడంతో తలకు బలమైన గాయంతో బ్రెయిన్ డ్యామేజ్ అవ్వడంతో ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంటకు మృతి చెందడం జరిగింది. కుటుంబీకులు, గ్రామ పెద్దలు మాఘపు మహేష్, కోణాల కృష్ణ లు యూనియన్ ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ కి తెలియజేయడంతో ఆయన ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల ప్రాణాలకు రక్షణ కరువైందని డిప్యూటీ సీఎం గారు భవన నిర్మాణ కార్మికుల ప్రాణాలకు రక్షణగా సంక్షేమ బోర్డు పునప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ కన్స్ట్రక్షన్ రంగాల్లో ప్రధానంగా పాత్ర భవన నిర్మాణ కార్మికుల దేనిని అలాంటి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేయడం ప్రభుత్వం అలసత్వం విడనాడాలని సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయాలని ఆయన అన్నారు. కోట్లాది రూపాయల బిల్డింగ్ నిర్మాణాల్లో ఖర్చు చేస్తూ కనీసం కార్మికులకు ఇన్సూరెన్సు చేయించడంలో యాజమాన్యం, బిల్డర్స్, ఇంజనీర్స్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ప్రతి నిర్మాణ కన్స్ట్రక్షన్లో బిల్డర్స్, ఇంజనీర్స్, యాజమాన్యం నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించి భవన నిర్మాణ కార్మికులకు భరోసా నిలవాలని ఆయన అన్నారు. అనంతరం బిల్డింగ్ నిర్మాణాన్ని పరిశీలించి బిల్డింగ్ వద్ద ఆందోళన నిర్వహించి కోరాడ కొండరాజు లు కుటుంబానికి నష్టపరహారం చెల్లించాలని, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని నిరసన ఆందోళన చేయడం జరిగింది. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ ఎముల సత్తిబాబు, కుటుంబీకులు కోరాడ సత్యవతి, దుర్గాప్రసాద్, నాగ చంటి, కోరాడపార్వత, లావరాజు, సత్తిబాబు, నాగభూషణం, పోరాడ దేవ, దయ్యాల కుమారి,దయ్యాల మంగా, కోరాడ సతీష్, పులుగు రాంబాబు, సింహాచలం, ముడుగు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు రాజ్యాధికారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా,నవంబర్ 2,నిజం చెపుతాం న్యూస్: శెట్టిబలిజ జాతి కోసం అహర్నిశలు పరితపించిన జాతిపిత స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాల సాధనకు పునరంకితం అవుదామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. శెట్టి బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కాకినాడ రూరల్ గైగోలుపాడులో జరిగిన కార్తీక వన సమారాధన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. తొలుత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన సంఘీయులను ఆప్యాయంగా పలకరిస్తూ.. వారి యొక్క కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ జాతి సమైక్యత కోసం ప్రతి ఏటా వన సమారాధన నిర్వహించి జాతి ఐక్యత, పటిష్టతకు కృషి చేయడం శుభ పరిణామం అన్నారు. ఇతర జాతులను గౌరవిస్తూనే.. శెట్టిబలిజల అభ్యున్నతి కోసం సంఘీయులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ నెల 16 న అమలాపురంలో భారీ అంచనాలతో జరిగే శెట్టిబలిజల వన సమారాధనకు రాజకీయ పార్టీలకు అతీతంగా హాజరై సంఘ ఐక్యతను చాటాలని కోరారు. సంఘం పటిష్టత, ఐక్యత, రాజ్యాధికారం సాధన దిశగా సంఘీయులంతా కృషిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమని, ఇందుకు తానే ఒక ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, సివిల్ సప్లయిస్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, శెట్టిబలిజ సంఘ జిల్లా అధ్యక్షుడు చొల్లంగి వేణుగోపాల్,సివిల్ సప్లైస్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి, శ్రీనివాస బాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి ఆంజనేయులు, పాలికి సతీష్, చొల్లంగి శ్రీను, గుబ్బల అప్పారావు, పెద్ద ఎత్తున శెట్టిబలిజ సంఘీ యులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి చూపు బీఆర్ఎస్ వైపే






శేరిలింగంపల్లి, నవంబర్ 02 నిజం చెపుతాం:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్ జోష్. పార్టీలోకి ఊపందుకున్న చేరికలు. జూబ్లీహిల్స్ ఎన్నికతోనే కాంగ్రెస్ అరాచక పాలనకు అంతం!. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..

ఈ చేరికలతో బీఆర్ఎస్ రాబోతున్నట్లు ప్రతి ఒక్కరికీ మెసేజ్ వెళ్తోంది. – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్, బీజేపీ నేత నవతా రెడ్డి.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్. రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ భ్రష్టుపట్టించిందని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేసిన రేవంత్ సర్కార్.. పథకాలన్నింటినీ బంద్ చేసిందని ఫైరయ్యారు. మహిళలకు రూ.4 వేలు, యువతులకు రూ. 2500, స్కూటీలు, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ నోటికొచ్చిన హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి ఏడు వందల రోజులైనా ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా తులం బంగారం ఇస్తామని చెప్పి.. ఇప్పుడు మెడలో చైన్ కూడా లాగేస్తోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు కేటీఆర్. ఇప్పుడు వరుసగా జరుగుతున్న చేరికల కార్యక్రమంతో.. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ మెసేజ్ వెళ్తోందని ఆయన స్పష్టం చేశారు. మరో 500 రోజుల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకొని రాష్ట్రాన్ని బాగుచేసుకుందామని చెప్పారు. ఇక.. ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే జూబ్లీహిల్స్‌లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు కేటీఆర్. బీఆర్ఎస్ తరఫున బరిలోకి దిగిన మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గోపీనాథ్‌ను తలుచుకొని మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకుంటే.. దాన్ని కూడా డ్రామా అంటూ కాంగ్రెస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డ ఆయన.. అలాంటి కాంగ్రెస్‌కు మహిళలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు కేటీఆర్.

# బహిరంగ చర్చలకు మేము సిద్ధం



బహిరంగ చర్చలకు మేము సిద్ధం
టైము..... ప్లేస్.... డిసైడ్ చేయండి
అవినీతికి కేరాఫ్ గా పని చేసింది మీరే
దొంగే దొంగ అన్న చందంగా ఉంది
మీ వ్యవహారం
మీ అవినీతి నీ తట్టు కో లేకే పద్మావతి
ఉత్తమ్ ను గెలిపించారు
ల్యాండ్... సాండ్... లిక్కర్
వ్యాపారాల్లో అవినీతి మీది...
ఉత్తం, పద్మావతి లను విమర్శించే
అర్హత నీకు లేదు
ఉత్తం పద్మావతి లా పాలనలో జనం
స్వేచ్ఛగా ఎవరి పనులు వారు చేసుకుంటున్నారు

కోదాడ, నవంబర్, 02( నిజం చెపుతాం):

నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లేనని నిజాయితీతో పరిపాలన చేస్తున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లను విమర్శించే స్థాయి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు లేదని కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు ఆదివారం తన నివాసంలో మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి లపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన నిరాధార అసత్య ఆరోపణలను ఖండిస్తూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉండే ఐదు సంవత్సరాల పాటు నియోజకవర్గంలో ల్యాండు సాండ్ లిక్కర్ దందా లపై కమిషన్లు బహిరంగంగా తీసుకున్నది ఎవరో కోదాడ ప్రజలందరికీ తెలుసు అన్నారు. కోదాడ నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై అభివృద్ధిపై తాము చర్చలకు సిద్ధమేనని టైం ప్లేస్ డిసైడ్ చేసుకోవచ్చని సవాలు విసిరారు. కోదాడ నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఎత్తిపోతల పథకాలకు రోడ్లకు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ వైద్యశాల ఆర్టీసీ బస్టాండుకు అభివృద్ధి చేస్తున్న విషయం కనిపించడం లేదా అన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక నిరాధారణమైన అసత్య ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు ఇటీవలే మీ చుట్టూ ఉన్నవారు సీఎం సహాయ నిధి కాజేసిన వ్యవహారం బయటపడలేదా అని ఘాటుగా విమర్శించారు. అవినీతి పై మాట్లాడుతున్న మీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందని ఎద్దేవ చేశారు. కోదాడ నియోజకవర్గంలో ప్రజలు ఉత్తం పద్మావతి పాలనలో ఎవరి పనులు వారు చేసుకుంటూ స్వేచ్ఛగా ఉన్నారన్నారు. మీ పాలన టి విసిగిన జనం ఉత్తం పద్మావతిని భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. విమర్శలు మాని జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ సమావేశంలో ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, పారా వెంకటేశ్వర్లు, నెమ్మది దేవమని, వంగవీటి శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ఎండి ఖాజా మొయినిద్దీన్, రావెళ్ళ కృష్ణారావు వంటి పులి శ్రీనివాస్, మల్లు వెంకటరెడ్డి మల్లు నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు మేకపోతుల సత్యనారాయణ, కందరపోయిన పెద్ద వేలాద్రి, బొలిశెట్టి రాము, చిత్తులూరి భీమయ్య, మైలారం శెట్టి భాస్కర్ షేక్ ఇక్బాల్, లైటింగ్ ప్రసాద్ వెంకటేశ్వరరావు, అవిరే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంపరలో ఘనంగా వనసమారాధన కార్యక్రమం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (పెదపూడి),నవంబర్ 2,నిజం చెపుతాం:

పెదపూడి మండలం సంపర గ్రామంలోని శ్రీ బాల త్రిపుర సుందరి సమేత ఈ క్షణముక్తేశ్వర స్వామి వారి సన్నిధిలో గ్రామ ప్రజలందరికీ సహకారంతో ఆదివారం 32వ వన సమారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా వనదేవతా పూజా కార్యక్రమంలో భాగంగా ఉసిరి చెట్టుకి, తులసి మొక్కకి కళ్యాణం చేసి లక్ష్మీనారాయణ పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. సంపర గ్రామ ప్రజలందరూ కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం జరిగిన వన సమారాధన కార్యక్రమంలో సంపర,పరిసర గ్రామాల ప్రజలు దాదాపుగా 5000 మంది పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని పర్యావరణహితంగా ఎటువంటి విధమైన ప్లాస్టిక్ గ్లాసులను, ప్లాస్టిక్ ప్లేటులను వాడకుండా కేవలం అరిటాకులను ఉపయోగించి నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.సమిష్టి సహకారంతో సమాజహితం కోరి అందరికీ ఆదర్శంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూన్నా




పిఠాపురంకాంసెన్సీ,నవంబర్ 2,నిజం చెపుతాం న్యూస్:

ఇది కేవలం కక్ష సాధింపు చర్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను మాజీ కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు మరియు పిఠాపురం నియోజకవర్గ ఇం చార్జ్ శ్రీమతి వంగాగీతావిశ్వనాధ్ కల్తీ మద్యం కేసులో జోగిరమేష్‌ను దురుద్దేశంతోనే ఇరికించారు కస్టడీలో ఉన్న కేసులో ఏ నిందితుడు జనార్ధన్‌రావు ద్వారా జోగి రమేష్ పేరు చెప్పించారు. అన్నారు.దానిపై జోగి రమేష్ చేసిన సవాల్, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ సాక్షిగా ఆయన చేసిప ప్రమాణంపై ఇప్పటి వరకు స్పందించని టీడీపీ నేతలు జోగి రమేష్ కుటుంబాన్ని ఇంకా వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.అందుకే రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్ట్‌లు లేని లిక్కర్ స్కామ్‌లు సృష్టించారు.కల్తీ మద్యం తయారుచేస్తూ టీడీపీ నాయకులు అడ్డంగా దొరికిపోవడంతో, ఆ బురదను వైయస్సార్‌సీపీకి అంటించే కుట్ర చేస్తున్నారు.కల్తీ మద్యం కేసులో సీబీఐ దర్యాప్తు కోరిన జోగి రమేష్ దానిపై హైకోర్టులో పిటిషన్. అది విచారణకు రాకముందే జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్టు చేశారు.కాశిబుగ్గ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో తొక్కిసలాట. పలువురి దుర్మరణం. మొంథా తుపాన్ సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వ వైఫల్యం.రెండింటి నుంచి డైవర్షన్ కోసమే జోగి రమేష్ అరెస్ట్ కల్తీ మద్యం కేసులో పక్కా ఆధారాలున్నా, కొందరు టీడీపీ నాయకులు అరెస్ట్ లేదు.కేవలం కక్ష సాధింపు కోసమే జోగి రమేష్‌ను ఇరికించి అరెస్టు చేశారు.ప్రభుత్వ దమనకాండను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్నారు.

# సర్వాయి పాపన్నకు ప్రత్యేక పూజలు



ఘనంగా మేకపోతుల వారి కార్తీక వన భోజన మహోత్సవం

గరిడేపల్లి నవంబర్ 2 (నిజం చెపుతాం):

గరిడేపల్లి గ్రామంలో మేకపోతుల వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్తీక వన భోజనం మహోత్సవంలో పాల్గొన్న మహిళలు యువకుల మేకపోతుల కుటుంబాల వారికి చెందిన వారందరూ ఆదివారం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వనభోజన మహోత్సవం సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆటపాటలతో కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడా పోటీలు నిర్వహించారు. మేకపోతుల కుటుంబానికి చెందిన 40 కుటుంబాల వారు కార్తీక మాసం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటల పోటీలలో గెలుపొందిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మహిళలు యువకులు, చిన్నారు లు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ సోసైటీ టెన్త్, ఇంటర్ చెరుటుకు చివిరి అవకాశం

నేరేడుచర్ల, నవంబర్ 2,నిజం చెపుతాం న్యూస్:

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ ద్వారా టెన్త్, ఇంటర్ కోర్సుల్లో చేరుటకు చివరి అవకాశం ఈనెల 7 వరకు కలదని సెంటర్ కోఆర్డినేటర్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల %ూూూ% కేంద్రం నందు ఇప్పటివరకు టెన్త్, ఇంటర్ కోర్సులందు చేరిన విద్యార్థులకు తరగతులు ప్రారంభిస్తూ, ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు వివిధ కారణాలవల్ల చదువు మధ్యలో ఆపిన విద్యార్థులకు, వయోజనులకు ఇట్టి ఓపెన్ విధానం ద్వారా టెన్త్, ఇంటర్ పూర్తి చేసి తదనంతరం కూడా చదువులు కొనసాగించి ఉద్యోగ అవకాశాలకై పోటీ పరీక్షల్లో సత్తా చాటవచ్చని , ఇప్పటికే సర్వీసులో ఉన్నవారు అర్హత గల చదువులు పూర్తి చేసి ప్రమోషన్లు పొందవచ్చని ఇట్టి సదవకాశాలను వినియోగించుకోవాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ ఖాన్ కట్ట వెంకటేశ్వరరావు కురివెళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే నల్లమిల్లిని అభినందించిన సీఎం చంద్రబాబు



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి),నవంబర్ 2,నిజం చెపుతాం:

మొంథా తుఫాన్ సమయంలో అహర్నిశలు శ్రమించి, ప్రజాక్షేత్రంలో నిరంతర పర్యటనలు చేసి తుఫాన్ తీవ్రతను సమర్థవంతంగా ఎదుర్కొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని శనివారం సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... అనపర్తి నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మొంథా తుఫాన్ సమయంలో స్ఫూర్తిదాయక భూమిక పోషించారని కొనియాడారు. ఎమ్మెల్యే నల్లమిల్లి చొరవతో నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తమయ్యారని, అలాగే అధికారులను ఎమ్మెల్యే నల్లమిల్లి పూర్తిస్థాయిలో సమన్వయం చేసి తుఫాను తీవ్రతను ఎదుర్కోవడంలో విశేషమైన కృషి చేసారని అభినందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే నల్లమిల్లికి ప్రత్యేక ప్రశంసా పత్రం, షీల్డ్ అందజేశారు. తమ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి సీఎం నుండి ప్రత్యేక అభినందనలు దక్కడంతో అనపర్తి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



సిపిఎం గరిడేపల్లి మండలం కార్యదర్శి ఎస్ కే యాకూబ్

గరిడేపల్లి నవంబర్ 2 (నిజం చెపుతాం):

గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ జిలకర పెంటయ్య అధ్యక్షతన జరిగినది. ఆదివారం రోజు జరిగిన ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎన్నికల్లో వ్యవసాయ కార్మికులందరికీ ఒక్కో మహిళకి నెలకి 2500 ఇస్తానని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలైనా అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. 500 గ్యాస్ ఇస్తామని ఇది కూడా అమలు చేయటం లేదు కేంద్రంలో మోడీ సర్కారు నూతన ఆర్థిక విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తూ కార్పొరేటర్లకు దేశ సంపదను దోచి పెడుతుందని అన్నారు రోజువారి వాడుకునే నిత్యవసలు వస్తువుల ధరలు విపరీతంగా పెంచడం తో పేదలు కొనలేని పరిస్థితిలో ఉన్నారని, వికసిత్ భారత్ అంటూ అందమైన పదాలు చెబుతూ ప్రజలను సమస్య ఊబిలోకి ముంచి వేస్తున్నారని అన్నారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో లక్ష మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తానని చెప్పి అధికారులకు వచ్చాక ఆ సమస్యను ఊసేతటం లేదని అన్నారు స్వామినాథన్ కమిషన్ పంట ఉత్పత్తి కయ్యే ఖర్చు కంటే మరో 50% కలిపి ఇవ్వాలని స్వామినాథన్ సిఫారసులు చేస్తే చెత్తబుట్టలో వేశారని అన్నారు. పంట నష్టాలు వస్తే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఎక్కడుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరారెడ్డి, మార్కపుడి వీరస్వామి, పోలేపల్లి లచ్చయ్య, నాగవల్లి రాంబాబు, సిహెచ్ వెంకన్న, మంగమ్మ, చిలుక లక్ష్మమ్మ, సైదమ్మ, హుస్సేనమ్మ, రేవూరి చిన్ని, చిన్న పంగు వెంకన్న, చిలక ఉపేందర్ రాంబాబు, జీలకర్ర పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా కళ్యాణ మండపంలో భగవద్గీత ప్రవచనాలు



హుజూర్ నగర్ నవంబర్ 2 నిజం చెబుతాం న్యూస్:

మన స్థానిక శ్రీ సాయిబాబా కళ్యాణ మండపం, హుజూర్‌నగర్‌లో భగవద్గీతా ప్రవచనాల శ్రేణిలో భాగంగా ఈ ఆదివారం 12వ అధ్యాయం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ 12వ అధ్యాయ ప్రవచనంతో పాటు, మహిళాభక్తులు విష్ణు సహస్రనామ పారాయణం మరియు దామోదర హారతి కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ పుణ్య కార్యక్రమంలో ప్రవచనకర్త శ్రీ మన్ హృషీకేశ్ ప్రభుదాస్ భగవద్గీతలోని భక్తి యోగ సారాంశాన్ని ఆధ్యాత్మికంగా, మనసును అలరించే విధంగా వివరించారు.భక్తి ద్వారా మనసు శుద్ధి మరియు నిస్వార్థ సేవా భావం ఎలా పెంపొందించుకోవాలో ఆయన స్పష్టంగా తెలియజేశారు.కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించిన వారు మట్టపల్లి శ్రీమన్నారాయణ భక్తులందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

ఏకాదశి ప్రసాదం.ఈ ఆదివారం ఏకాదశి సందర్భంగా భక్తులందరికీ ప్రత్యేక ప్రసాదం అందించబడింది.భగవంతుని దివ్యకృపతో భక్తులు ఎంతో ఆనందభావంతో ప్రసాదం స్వీకరించి ఆధ్యాత్మిక సంతృప్తి పొందారు

ప్రసాద దాతలు మానేపల్లి శివరామకృష్ణ ప్రసాద్ (బాబు) (తమ కుటుంబ సభ్యులతో కలిసి భగవంతుని సేవలో భాగమై, ఏకాదశి సందర్భంగా భక్తులందరికీ రుచికరమైన ప్రసాదం సమర్పించారు) ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుకాటేపల్లి నర్సింహరావు భోగ్గవరపు రాధ అత్మూరి అంజినేయులు

పెండేలా నాని లక్ష్మణ్ వెంకటేశ్వర్లు సుధాకర్ హరీశ్ వెంకటలక్ష్మి

మహేష్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు జూలకంటి ఉపేంద్ర బండి సుధా బండి నాగేశ్వరరావు శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోదారుల సమస్యలు పరిష్కారం

హుజుర్నగర్ సబ్ డివిజన్ ఎ. డి. ఇ.కార్యాలయం.

నేరేడుచర్ల, నవంబర్ 2/నిజం చెపుతాం న్యూస్:

తేదీ 3 .11. 2025 సోమవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా హుజూర్ నగర్ లోని సబ్ డివిజన్(ఎ. డి. ఇ. ) ఆఫీస్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించబడును. కావున నేరేడుచర్ల మండలంలోని విద్యుత్ వినియోగదారులు ఏమైనా సమస్యలు ఉంటే దరఖాస్తును ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సమస్యలపై దరఖాస్తు చేసుకోన వచ్చును.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478.

## శ్రీమద్విరాట్ పోతులూరి గోవింద మాంబ సమేత



శ్రీమద్విరాట్ పోతులూరి గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయమునకు విరాళం ప్రకటించిన గుండోజు రమాకాంత్ చారి స్వామి
హుజూర్నగర్ మండలం నవంబర్ 2 నిజం చెపుతాం న్యూస్ రూరల్
హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి దేవాలయం నిర్మాణం ఖర్చులు భారీగా ఉన్నాయి కావున వేపల సింగారం గ్రామస్తులు గుండోజు రామాచారి ధర్మపత్ని గోవిందమ్మ వారి కుమారుడు గుండోజు రమాకాంత్ చారి స్వామి ధర్మపత్ని అవంతి 40 వేల రూపాయలను గుడి ఖర్చులు కోసమని అందజేయడం జరిగినది గతంలో కూడా దేవాలయము శంకుస్థాపన పనులు ప్రారంభించేటప్పటికీ ఆరోజు పదివేల రూపాయలు దేవాలయ కమిటీ వారికి ఇచ్చినారు ఇప్పుడు ఇచ్చిన 40 వేలు కలుపుకొని మొత్తం 50 వేల రూపాయలు దేవాలయ నిర్మాణం కొరకు ఇవ్వటం జరిగినది కావున వారిని వారి కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలు చేకూరాలని శ్రీ మద్విరాట్ పోతులూరి గోవిందా మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దివాశిసులు కలగాలని కమిటీ తరఫున ప్రార్థిస్తున్నాము దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కమిటీ తరఫున ప్రార్థిస్తున్నాము ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ కడవెండి వెంకట చారి సోమవరపు వెంకటాచారి వెల్లంకి వెంకటేశ్వర చారి బూచిపల్లి వీరారెడ్డి చామకూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బంద్‌కు టీజీవిపి సంపూర్ణ మద్దతు



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ డిమాండ్
ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 02,(నిజం చెపుతాం):
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని ఆదివారం ఆదిలాబాద్ లో ఓ ప్రకటనలో టీజీవిపి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు సోమవారం నుండి ప్రైవేటు డిగ్రీ.పీజీ. బి ఈ డీ. ఇంజనీరింగ్ కళాశాలలు చేస్తున్న నిరవధిక బంద్ టీజీవీపి సంపూర్ణ మద్దతు తెలిపింది రాష్ట్రంలో ప్రభుత్వం ఫీజుల విడుదల పై నిర్లక్ష్యం ఫీజు రియంబర్స్మెంట్ పథకం ఎత్తివేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు ఈ విషయంపై ఆదివారం టీజీవిపి ఓ ప్రకటనలో విడుదల చేసింది.

## బోథ్ కోర్టు భవనాన్ని పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్



నెరడిగొండ నవంబర్ 02(నిజం న్యూస్, ప్రతినిధి ):
ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం ఈరోజు హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ శ్రీ కె లక్ష్మణ్. నిర్మాణంలో ఉన్న బోథ్ కోర్టు భవనాన్ని పరిశీలించడం జరిగింది. పనులు జరుగుతున్న తీరును, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ కోర్టు భవనాన్ని వీలైనంత త్వరగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె ప్రభాకర్ రావు. బోథ్ కోర్టు న్యాయమూర్తి పి. మౌనిక. అలాగే బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వామన్ రావు దేశ్పాండే, సెక్రటరీ శ్రీ పంద్రం శంకర్. అడిషనల్ ఎస్పీ శ్రీ సురేందర్ రావు , డీ.ఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి , ఆర్డీఓ శ్రీమతి స్రవంతి , తహసీల్దార్ శ్రీ సుభాష్ చందర్ , సర్కిల్ ఇన్ స్పెక్టర్ గురుస్వామి, ఏపీపీ శ్రీ శ్రీధర్. న్యాయవాదులు ఆడెపు హరీష్, ఠాకూర్ రూపేందర్ సింగ్, కుమ్మరి విజయ్ కుమార్, చౌహాన్ విక్రమ్ సింగ్, వివేక్ సింగ్, ఎట్టం రాములు ఎన్ బి సి సి సిబ్బంది , కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఫ్ ఎం డి ఉచిత గాలికుంటు



-వ్యాధి నివారణ టీకాలు
నేరడిగొండ నవంబర్ 02(నిజం న్యూస్, ప్రతినిధి ):
నేరడిగోడ మండలంలోని తేజాపూర్ గ్రామంలో గల గేదెలు మరియు గోజాతి పశువులలో గాలికుంటు నివారణ టికాలు వేయడంతో పాటు మరియు పశువులకు ఆధార్ చెవిపోగులను కూడా వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ గోపి కిషన్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ జీవన్ ప్రజలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తమ తమ పశువులకు టీకాలు ఇప్పించి గాలికుంటు వ్యాధిని నివారించాలని తెలియజేశారు. ఇందులోరాథోడ్ మరియు పశు వైద్య సిబ్బంది వెంకన్న, గోపాలమిత్ర కూన సురేష్ ,శివ, జంగు తో పాటు రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌లపై కఠిన చర్యలు

నవంబర్ 2:(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):
జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక కఠిన తనిఖీలు చేపట్టబడ్డాయి. జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన ఈ డ్రైవ్‌లో మొత్తం 64 మైనర్ వాహనాలు సీజ్ చేయబడ్డాయి. మైనర్లు, వారి తల్లిదండ్రులు కలిపి 65 మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అదనంగా 45 వాహనాలకు రూ.11,295 విలువైన పెండింగ్ చలానాలు వసూలు చేశారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం మైనర్ల వాహన నడిపింపుపై బాధ్యత తల్లిదండ్రులదేనని పోలీసు అధికారులు హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా అదనపు పోలీసు అధికారి, ఇన్స్పెక్టర్లు, అన్ని స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓ లు పాల్గొన్నారు.



## భైంసా కుబీర్ మార్కెట్ యాడలో సిసిఐ



నవంబర్ 2 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):
ముధోల్ నియోజకవర్గం శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు ఈ సందర్భంగా పత్తి రైతులకు సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల లో రైతులు అమ్మాలని రైతులకు మద్దతు ధర లభిస్తుందని వెల్లడించారు రైతులు దళారులను నమ్మకూడదని మోసపోవద్దని సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు పత్తి మద్దతు ఒక క్వింటాల్ కి ధర 8110 రైతులకు మద్దతు ధర వెల్లడించారు.భైంసా పట్టణంలోని కాటన్ మార్కెట్ యార్డ్ నందు సి. సి. ఐ. కొనుగోళ్ళను ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు ఉదయం 9 గంటలకు కొనుగోళ్లు ప్రారంభం అవుతాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సి. సి. ఐ. ద్వారా పత్తి క్వింటాలుకు 8110 రూపాయల మద్దతు ధర లభిస్తుందన్నారు. భైంసా కుభీర్ లో కేంద్రాలు ప్రారంభం అవుతాయన్నారు.

## నిర్మల్ జిల్లాలో పథ సంచలన్ రాష్ట్రీయ స్వయంసేవక్



నవంబర్ 2 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్మల్ నగరం ఆధ్వర్యంలో ఈనెల 4వ తారీఖున
మధ్యాహ్నం మూడు గంటలకు నగరంలోని మూడు స్థలాల నుండి( దేవరకోట దేవస్థానం,. ఏ ఎన్ రెడ్డి. రెడ్డి కాలనీ, ఆర్ కె కన్వెన్షన్ హాల్ )పథ సంచలన్ కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్మల్ నగర సంఘచాలక్ డాక్టర్ తుమ్మల ప్రమోద్ చంద్ర రెడ్డి తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సార్వజనికోత్సవ సభ ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. చిటికెశి శ్రీనివాస్ , విశిష్ట అతిథి గా ఎంకే సింగ్ ఐపీఎస్, వక్తగా శ్రీరామ్ భరత్ కుమార్ క్షేత్ర ప్రచారక్ లు పాల్గొంటున్నారని కావున సమస్త నిర్మల్ పట్టణ హిందూ బంధువులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలాక్ నూకల విజయ్ కుమార్ , జిల్లా కార్యవాహ శ్రీబొద్దుల అశోక్ , జిల్లా సహ కార్యవాహ మంచిరాల నాగభూషణం, నగర కార్యవాహ కిన్నెర్ల రవి ఆర్ఎస్ఎస్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గల్ఫ్ కార్మికులు!!



జన్నారం,నవంబర్ 02,(నిజం చెపుతాం న్యూస్)
మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామస్తునికి ఈరోజు 12వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. వివరాల్లోకి వెళితే రాంపూర్ గ్రామానికి చెందిన కరాజుల రాజేందర్ వారిది నిరుపేద కుంటుబం రోజువారీ కూలీ చేస్తే గాని పుటగడపడం కష్టం,వారికి సేవ భావంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు సహకారంతో హాస్పిటల్లో చికిత్స ఖర్చుల కోసం 12 వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపకులు కల్లెడ భూమయ్య,మాదాసు రమేశ్ లు మాట్లాడుతూ యువకులు బైక్ పై ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాంపూర్ గ్రామం అధ్యక్షులు మాట్లాడుతూ యువత మద్యానికి బానిస కావద్దు అని యువకులను కోరారు,మంచిగా చదువుకొని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ ఆర్థిక సహాయనికి సహకరించిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సిరికొండ వెంకటేష్,ఉపాధ్యక్షులు మురుకుంట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



నవంబర్ 2:(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):
బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆటో యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా పాతర్ల నరేష్ అధ్యక్షుడిగా,రఘు ఉపాధ్యక్షుడిగా,వంశీ (క్యాషియర్ )కోశాధికారిగా ఎన్నికయ్యారు. కార్యక్రమానికి పెండం శ్రీనివాస్, కొడుకల శ్రీనివాస్, చైతన్య, పాతర్ల రమణ, కొడుకల శ్రీకాంత్ వంజరి రత్నాకర్ హాజరై కొత్త కమిటీకి శుభాకాంక్షలు అందించారు. నూతన కార్యవర్గానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## రోటిగూడలో అక్రమ కలప పట్టివేత



జన్నారం,నవంబర్ 02,(నిజం చెపుతాం న్యూస్):
మండల కేంద్రంలోని రోటిగూడ గ్రామంలో అటవీ అధికారులు సోదాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాలాజి సుధాకర్,బాలాజీ భాస్కర్ ఇళ్లల్లో సోదాలు జరపగా వారి వద్ద నుండి 3 హెచ్ పి శక్తి గల రెండు కట్టెకోత మిషిన్లు మరియు 24,503/- విలువ చేసే కలప స్వాధీనం చేయబడింది. ఈ సోదాలలో జన్నారం ఎఫ్ఆర్ఓ సుష్మారావు,తాళ్ళపేట ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ,ఇందన్ పల్లి డివైఆర్ఓ సాగరిక,పోచమల్లు,ఎఫ్ఎస్ఓ లు శంకర్,నరేష్,రవి మరియు ఎఫ్బిఓ రహీముద్దీన్,సాయి,రవికిరణ్,అనిత,జ్యోతి,కృష్ణమూర్తి,రుబీనా,వెంకటేష్,లవన్ మరియు బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భీమన్న గుట్టపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి



భీమన్నగుట్టని తక్షణమే ముదిరాజులకు అప్పగించాలి ముదిరాజుల డిమాండ్
నవంబర్ 2 :(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):
నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ మాట్లాడుతూ ముదిరాజ్ సమాజానికి ప్రభుత్వం అండగా నిలవాలని, భీమన్న గుట్ట స్థల వివాదంపై వెంటనే స్పందించాలని కోరారు. ముదిరాజులు వందల ఏళ్లుగా వారసత్వంగా భీమన్న దేవుడిని ఆరాధిస్తూ సర్వే నంబర్ 530లోని 60 ఎకరాల్లో పండ్ల పెంపకాన్ని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. 2003లో మండల రెవెన్యూ అధికారి నిర్వహించిన సర్వేలో ఈ భూమి ముదిరాజ్ సమాజానికి చెందినదని నిర్ధారించారని గుర్తు చేశారు. అయితే ఇటీవల ఆ ప్రాంతంలో వివిధ సంఘాలకు కమ్యూనిటీ హాల్‌లు, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణాల కోసం సన్నాహాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భీమన్న గుట్ట ముదిరాజుల వారసత్వ సంపదగా కాపాడబడాలని, ఆ ప్రాంతంలో భీమన్న దేవాలయం, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి అవసరమైతే విజిలెన్స్ విచారణ జరపాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘం యువజన నాయకులు పాతర్ల హరీష్ ముదిరాజ్, అడప చందు, రోహిత్ ముదిరాజ్ కుల సంఘ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యవేక్షిస్తున్న శిక్షణ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ అధికారులు



ప్రభుత్వ పథకాలు ఎలా ప్రజలకు అందుతున్నాయి పథకాల వల్ల జీవన పరిస్థితులు మారుతున్నాయా
నెరదిగొండ నవంబర్ 02(నిజం న్యూస్, ప్రతినిధి ): అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామపంచాయతీలో ఆల్ ఇండియా (ఐఏఎస్) (ఐపీఎస్) ఆఫీసర్లు 5 గురి టీమ్ కుమారి గ్రామంలో నాలుగు రోజులపాటు గ్రామంలో ఉండి వివిధ ప్రభుత్వ శాఖలు ఇలా పనిచేస్తున్నాయి. ప్రజలకు ఎంతవరకు లాభం చేకూరుతుంది. అనేది చూస్తారు. ప్రజలకు ఇంకా గ్రామ అభివృద్ధికి కావలసిన పథకాలు ఏమైనా ఉన్నాయా అనేది జిల్లా కలెక్టర్ గారికి నివేదిస్తారు. మొదటిరోజు గ్రామానికి చేరుకొని బస చేస్తారు. రెండవ రోజు గ్రామంలో తిరిగి పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం వివిధ శాఖల వ్యవహార శైలిని పరిశీలిస్తారు. గ్రామం యొక్క మ్యాప్ గీసి గ్రామ సదుపాయాలను చూపిస్తారు. మూడవరోజు లోకల్ లీడర్లతో డ్వాక్రా గ్రూపు వృత్తి వారితో ఆశ వర్కర్లతో అంగన్వాడీ టీచర్లతో సమావేశం చేస్తారు. తదుపరి నాలుగవ రోజు ఐదు సంవత్సరాల విజన్ ఎలా ఉండాలని గ్రామస్తులతో చర్చిస్తారు. ఇందులో అధికారులు రిషిత కుమారి ఐఎఫ్ఎస్, మయాంక్ ముద్గిల్ ఐపీఎస్, ఆశిష్ బిగోని ఐఎఫ్ఎస్, అంత్ర మేడన్ ఐఇఎస్, ఓం శుక్ల ఐఎస్ఎస్, మండల అధికారులు ఎంపీడీవో శేఖర్, ఆర్ ఐ నాగోరావ్ , ఆర్డబ్ల్యూఎస్ జేఈ సతీష్, పి ఆర్ జె ఈ రాథోడ్ దినేష్, ఎంపీ ఓ శ్యాంసుందర్,ఏ ఈ ఓ సాయి కీర్తన, కుమారి పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ దత్త హరి, టి ఏ వినోద్,ఎఫ్ఏ రాజేశ్వర్,జిపిఓ పెద్దులు, మాజీ సర్పంచ్ ఓర్స రాజు యాదవ్, వైస్ సర్పంచ్ గడ్డం నరేష్ రెడ్డి, గడ్డం భీమ్ రెడ్డి, వడ్ల నారాయణ,చంద్ర విట్టల్ తదితరులు ఉన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం ఇలా ఉంటే వాహనాలు వచ్చేది ఎలా ?



నేరడిగొండ నవంబర్ 02(నిజం న్యూస్, ప్రతినిధి): అదిలాబాద్ జిల్లాలోని నెరడిగొండ మండల పరిధిలోగల నేషనల్ హైవే 44 కుప్టి సర్వీస్ రోడ్డు మార్గం, కె ఎన్ ఆర్ కాంట్రాక్టు ఇష్టానుసారంగా బ్రిడ్జి నిర్మించి. చేతులు దులుపుకున్నారు. చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు ఏడ్చి గగ్గోలు పెట్టిన రోడ్డుపైన బయట యించిన ఎన్ని ప్రాణాలు పోయినా పట్టించుకోని అప్పటి అధికారులు ప్రభుత్వం. గ్రామాల్లోకి బస్సు మరియు ఇతర వాహనాలు రావాలి అంటే 1 కిలోమీటర్ దూరం నుండి యూటర్న్ తీసుకుని తిరిగి రావలసిన పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే నేషనల్ హైవే కుప్టి అండర్ బ్రిడ్జి (కె ఎన్ ఆర్ ) కాంట్రాక్టర్ ఇష్టను సారంగా చిన్న బ్రిడ్జి నిర్మించి.ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. హైవే నిర్మాణంలో ఉన్నప్పుడు చుట్టుప్రక్కల గల తర్లం, కుప్టి, కుమారి, కౌర, గాజిలి, గాంధారి,గ్రామల ప్రజలు రోడ్లపై బైఠాయించి రాస్తారోకోలు చేసి బ్రిడ్జి నిర్మాణం పెంచండి అన్నా పట్టించుకోని అప్పటి అధికారులు, ప్రభుత్వాలు,ప్రజలు అటువైపు దాటాలి అంటే బ్రిడ్జి కిందినుండి నడుచుకుంటూ వెళ్ళాలి.వెళ్లే మార్గంలో నీరు నిల్వ ఉండటం వల్ల క్రిమి కీటకాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.వేసిన చిన్న బ్రిడ్జి వల్ల కార్లు,బైకులు, ఆటోలు తప్ప వేరే వాహనాలు వెళ్లవు,ఇకనైనా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్,గారు అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఎత్తునాకు పెంచి ప్రజల ఇబ్బంది పడకుండా చూడాలని చుట్టూ పక్కల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం పలికిన అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 02 (నిజం చెపుతాం):ఆదివారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ కు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ స్వాగతం పలికారు. పట్టణంలోని అటవీ వసతి గృహంలో అదనపు కలెక్టర్, న్యాయమూర్తికి పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.న్యాయమూర్తికి స్వాగతం పలికిన వారిలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, ఏఎస్పీ రాజేష్ మీనా, ఆర్డీవో రత్న కళ్యాణి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## విజిలెన్స్-సంస్థ పనితీరును మెరుగుపరిచే సాధనం కావాలి..



ఎన్ఎండీసీ సీఎండీ అమితాభ్ ముఖర్జీ
నిర్ణయాలు పారదర్శకంగా ఉంటే, విజిలెన్స్ అవసరం ఉండదు
రామగుండం నవంబర్ 2, (నిజం న్యూస్):
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఇన్కమ్ ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రాజ్ గోపాల్ శర్మ సాంకేతికత వినియోగంతో అవినీతి నియంత్రణ సింగరేణి విశ్రాంత డైరెక్టర్ (పర్సనల్) డా.జి.ఎస్.జి. అయ్యంగార్ సింగరేణి విజిలెన్స్ వారోత్సవాల్లో ప్రముఖుల సందేశాలు ఎన్ఎండీసీ సహకారంతో గ్లోబల్ మైనింగ్ లోకి ప్రవేశానికి సంసిద్ధం:సీఎండీ ఎన్.బలరామ్ సింగరేణి భవన్, నవంబరు1,2025 ఏ సంస్థలోనైనా సరే విజిలెన్స్ శాఖ అన్నది సంస్థ పనితీరును,ఉద్యోగుల సమర్థతను మెరుగుపరిచే సాధనంగా ఉండాలని ఎన్ఎండీసీ సీఎండీ అమితాభ్ ముఖర్జీ అన్నారు.సింగరేణి భవన్ లో శనివారం సాయంత్రం జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా ప్రసంగించారు.ఎవరూ లేని సమయంలో కూడా,ఎవరిపట్ల నైనా సరే పక్షపాత రహితంగా సేవలు అందించే వ్యక్తుల వల్లే సంస్థల పని సంస్కృతి మెరుగుపడుతుందని, అలాంటి సమగ్రత కలిగిన వారు పెద్ద సంఖ్యలో ఉంటే జాతి నిర్మాణం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో సమయం,పరిస్థితి, ఫలితాలను అంచనా వేసి కొన్ని సందర్భాల్లో విచక్షణతో సత్వర నిర్ణయాలు తీసుకునే నాయకత్వాలు కూడా ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమన్నారు. నిబంధనల కన్నా నైతిక విలువలు గొప్పవని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో.. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ సింగరేణి బహుముఖ విస్తరణ ప్రాజెక్టులపై వివరించారు.అలాగే అంతర్జాతీయ రంగంలోకి అడుగు పెట్టాలన్న లక్ష్యంతో సాగుతున్న సింగరేణి..ఎన్ఎండీసీ భవిష్యత్ ప్రాజెక్టుల్లోనూ భాగస్వామిగా ఉండటానికి సంసిద్ధంగా ఉందని తెలిపారు.దీనిపై ఎన్ఎండీసీ సీఎండీ అమితాభ్ ముఖర్జీ స్పందిస్తూ..రానున్న రోజుల్లో బొగ్గు రంగంలో సింగరేణి సహకారాన్ని తాము తీసుకోవడానికి, అలాగే ఇతర మైనింగ్ రంగంలో సింగరేణిని భాగస్వామిగా చేసుకోవడంపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. పర్యావరణ పరిరక్షణలో సింగరేణి పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.శనివారం ఉదయం జరిగిన విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ వింగ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రాజ్ గోపాల్ శర్మ మాట్లాడుతూ...ప్రభుత్వ కార్యకలాపాలలో తగిన నిర్ణయాలను సమయానికి తీసుకోవడం అవసరమని, నిర్ణయాలు తీసుకునే ముందు సంబంధిత వర్గాల అభిప్రాయాలను తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం అని అన్నారు.నిర్ణయాలు పారదర్శకంగా ఉంటే అవినీతి లేదా అక్రమాలకు అవకాశం ఉండదని,దాంతో పౌరులకు మేలు జరుగుతుందని తెలిపారు. విధానపరమైన నిర్ణయాలు సక్రమంగా తీసుకుంటే విజిలెన్స్ అవసరమే ఉండదని స్పష్టం చేశారు.ప్రతి ఉద్యోగి తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా, నిస్సందేహంగా వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఏదైనా అంశంపై వివరణ కోరితే దాన్ని ప్రతికూలంగా కాకుండా వృత్తిపరమైన దృష్టితో స్వీకరించాలని సూచించారు."తప్పులు జరగడం మానవ సహజం-కానీ అవి ఉద్దేశపూర్వకమా లేదా అనుకోకుండా జరిగాయా అన్నది సమీక్షించి నిర్ణయించాలి,"అని పేర్కొన్నారు.టీమ్ సభ్యులతో కలిసి పనిచేయడం ద్వారా.. ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని రాజ్ గోపాల్ శర్మ పేర్కొన్నారు. అలాగే మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో..త్రిపుర రాష్ట్ర మాజీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సింగరేణి మాజీ డైరెక్టర్(పర్సనల్) జి.ఎస్.జి.అయ్యంగార్ మాట్లాడుతూ..సంస్థ అవసరాలకు కొనుగోలు చేసే ప్రతీ వస్తువు విషయంలో..పారదర్శక పద్ధతిని అవలంబిస్తే అవినీతిని కట్టడి చేయొచ్చన్నారు.ఈ ప్రొక్యూర్మెంట్ ను ప్రతీ సంస్థలోనూ కచ్చితంగా అమలు చేయాలన్నారు. అలాగే తన వృత్తి జీవితంలో ఎదురైన పలు సవాళ్లను,వాటిపై తాను స్పందించి పరిష్కరించిన వివరాలను కూలంకశంగా వివరించారు.కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షత వహించారు. సంస్థ డైరెక్టర్లు,ఎల్వీ సూర్యనారాయణ,కె వెంకటేశ్వర్లు,గౌతమ్ పొట్రు,తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న,జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్,అన్ని ఏరియాల జీఎంలు,కార్పోరేట్ జీఎంలు,వివిధ విభాగాల అధిపతులు,అధికారులు పాల్గొన్నారు.

# డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఈ అండ్ యం)గా..



పదోన్నతి పొందిన పామర్ల పైడీ శ్వర్ ని సన్మానించిన సిఎస్పీ ఉద్యోగులు

రామగుండం నవంబర్ 2,( నిజం న్యూస్):

సిఎస్పీ లోని ఉద్యోగులందరూ కలిసి,డిజియంగా పదోన్నతి పొందిన పామర్ల పైడి శ్వర్ కి పుష్ప గుచ్ఛం ఇచ్చి,శాలువతో సత్కరించారు.ఇటీవలే ఇక్కడికి బదిలీ పై వచ్చి ఇక్కడి సిఎస్పీ లో డ్యామరేజస్ లేకుండా, అత్యధిక రేకులను డిస్పాచ్ చేయడంలో అలాగే సిఎస్పీ ఉద్యోగుల సంక్షేమం విషయంలో తనదైన శైలి లో కంపెనీ కి మరియు కార్మికులకు మంచి చేస్తూ, అన్ని విధాలా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఉన్న అధికారికి ఇలా పదోన్నతి రావడం కార్మికులకు సంతోషం కలిగిస్తుంది అని,అన్ని యూనియన్ నాయకులు,కార్మికులు కొనియాడారు.

# కాల్వ రామ్ రెడ్డికి జాతీయ అవార్డు



జడ్చర్ల నవంబర్ 2, (నిజం చెపుతాం) పట్టణానికి చెందిన కాల్వ రామిరెడ్డికి సామాజిక సేవా విభాగంలో జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రైడ్ ఆఫ్ నేషన్ జాతీయ అవార్డు పొందారు. సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన కృషికి గాను ఈ గౌరవం లభించింది. ఈ సందర్భంగా జడ్చర్ల బీఆర్ఆర్ కాలేజ్ స్టేడియం గ్రౌండ్లో వ్తై వాక్ అసోసియేషన్, ఫుట్బాల్, క్రికెట్, అథ్లెటిక్స్, యోగా, కరాటే, వాకర్స్, డిజిటల్ మీడియా అసోసియేషన్ సభ్యులు రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు.

# పోరాటాల ద్వారానే 42 శాతం రిజర్వేషన్లుసాధించుకోవాలి.. శ్రీనివాస్ సాగర్




జడ్చర్ల నవంబర్ 2, (నిజం చెపుతాం):బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే తెలంగాణ తరహాలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టి పోరాటాలు చేసి సాధించుకోవాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు..

చాయ్ పే చర్చ కార్యక్రమంలో భాగంగా భూత్పూర్ మండల కేంద్రంలో వివిధ కుల సంఘ ప్రతినిధులు, మేధావులు, బీసీ నాయకులు తో కలిసి పాల్గొని ప్రసంగించారు.బీసీ మేధావులు మాట్లాడుతూ తమిళనాడు తరహాలో బీసీ లకు రిజర్వేషన్లు చట్టబద్ధత కలిగి ఉన్నప్పుడే అమలు అవుతాయని, రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితే తప్ప తెలంగాణలో బీసీలు రిజర్వేషన్లు అనుభవించ టానికి అవకాశం ఉంటుందని అన్నారు.బీసీ భావజాల వ్యాప్తి జరిగితేనే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని ఆ దిశగా బీసీలందరూ ముందుకు వెళ్లి కుల సంఘాలను, ప్రజాసంఘాలను, విద్యార్థి సంఘాలను, మేధావి వర్గాలను కలుపుకొని రిజర్వేషన్లను మన హక్కులను సాధించుకోవాలన్నారు..

ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఇఓ విజయకుమార్, మేధావి వర్గం నాయకులు జుర్రు నారాయణ యాదవ్, రమేష్ గౌడ్, ప్రొఫెసర్ డాక్టర్ రామరాజు, టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ పట్టణ ఉపాధ్యక్షుడు టి.కృష్ణ వివిధ కులసంఘ నాయకులు మల్లేష్ యాదవ్,గొడుగు రాజు ముదిరాజ్, శివ చారి,గుంటి గోపి, నరసింహ,రఘు, సాయిశంకర్, బాల్ రాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



గూడూరు ప్రతినిధి నవంబర్ 02 నిజం చెబుతాం:

గూడూరు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ...మండలంలోనీ పత్తి రైతులు నెక్కొండ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో భవాని కాటన్ జిన్నింగ్ మిల్లు లో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మధ్య దళారులను నమ్మకుండా తేమ శాతాన్ని బట్టి ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని, పత్తి తేమశాతం 8 నుండి 12% వరకు ఉండేలా రైతులు పత్తిని సిసిఐకి తీసుకురావాలి. సీసీఐలో 8 శాతం ఉండే పత్తికి రూ. 8110. 9 శాతం ఉండే పత్తికి రూ. 8028. 10 శాతం ఉండే పత్తికి రూ. 7947. 11 శాతం ఉండే పత్తికి రూ.7866. 12 శాతం ఉండే పత్తికి రూ. 7785 మద్దతు ధర లభిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలి. కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు సమ్మెట శ్రీనివాస్ గౌడ్, కందిక సుమలత పాల్గొన్నారు.

# ఘనంగా గ్రీన్ డే సెలబ్రేషన్స్



జడ్చర్ల నవంబర్ 2, (నిజం చెపుతాం): పట్టణంలోని పంచ వేద విద్యా మందిరంలో, 'గ్రీన్ డే' వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో పిల్లలు పచ్చని రంగు దుస్తులు ధరించి, ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ, మరియు పచ్చదనం యొక్క ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. మొక్కలు నాటడం, పచ్చని వస్తువులను ప్రదర్శించడం, రంగులు వేయడం, మరియు పర్యావరణ సంబంధిత కథలు చెప్పడం వంటి కార్యకలాపాలను నిర్వహించారు.

# రక్తదానం చేసిన మనోజ్




పలువురి అభినందనలు..

రామగుండం నవంబర్ 2, (నిజం న్యూస్):

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటోవ డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన,మారేపల్లి రాజేశ్వరి కంటి ఆపరేషన్ కోసం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందు తుండగా..రాజేశ్వరి కి ఆపరేషన్ చేయాలని పేషెంట్ కు బ్లడ్ తక్కువ ఉందని డాక్టర్లు సూచించగా,రాజేశ్వరి కుటుంబ సభ్యులు ఒకటవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు ఫోన్ చేసి తెలుపగా..వెంటనే స్పందించిన మల్లేష్,కటుకువినయ్ కి ఫోన్ చేసి, తెలపడంతో వినయ్ మిత్రబృందం మనోజ్ ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చి,బ్లడ్ అందించారని మడిపెల్లి మల్లేష్ తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు...



అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు...

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు:పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

రామగుండం నవంబర్ 2, (నిజం న్యూస్):

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో..బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో.. తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమిదని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు, ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01.11.2025 నుండి,01.12.2025 వరకు, కొనసాగుతాయని తెలిపారు.పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.(భారతియ న్యాయ సంహిత)బి.ఎన్.ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.డీజే,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు...రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో.. మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా,శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా.. ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు.ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నిషేధాజ్ఞలు 01.11.2025 నుండి,01.12.2025 వరకు, కొనసాగుతాయని తెలిపారు.పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.(భారతియ న్యాయ సంహిత)బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016,యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్ ) మరియు 22 (2)(ఏ) ( బి),22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నంబర్ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది: 01-11-2025 ఉదయం 6:00 నుండి,01-12-2025 ఉదయం 6 గంటల వరకు,అమలులో వుంటుంది అని, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు,సభలు, సమావేశాలు నిర్వహించకూడదు.పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి,బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ..బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి,బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము.మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



మద్దివంచ అమరవీరులత్యాగాల ఆశయ సాధనలో పయనిద్దాం

గార్ల, నవంబర్,2, నిజం న్యూస్:-

నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలను జరపండి పిలుపులో భాగంగా సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గార్ల మండలం, మద్దివంచ, అమరవీరుల గౌనీ వీరయ్య , బాడిషా సైదులు, మారుతి బిక్షం మద్దివంచ అమరవీరుల స్తూపాలపై జెండా ఎగరేయడం జరిగింది.అమరవీరులను స్మరిస్తూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మద్దివంచ మాజీ సర్పంచ్ కే బాబురావు, మాట్లాడుతూ,భూమికోసం భుక్తి కోసం, ఈ దేశం విముక్తి కోసం ఎందరో వీరులు దీరోదాతలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా పీడత ప్రజల కోసం అర్పించారని వీరుల త్యాగాలని మననం చేసుకుంటూ,వారి ఆశయ సాధనలో కంకణ బద్దులమై పోరాడాలని పిలుపునిచ్చారు.అర్థవలస అర్థ భూస్వామ్య వ్యవస్థను క్రూకటి వేర్లతో పికిలించి దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడం కోసం అనేకమంది విప్లవ వీర కిశోరాలు నేల రాలేరని,వారి త్యాగాలు వెలకట్టలేనివని నూతన సమాజం కోసం వారి చూపిన త్యాగాల బాటలో పునరక్కీతం కావాలని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో దున్నేవానికి భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టేన చరిత్ర విప్లవకారులదని,వారి అసమాన త్యాగాలతో గోదావరి లోయ నెత్తుటి సాక్షాలుగా నిలిచి సాధించి పెట్టిందని గుర్తు చేశారు.మద్దివంచ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మండల కార్యదర్శి జి, మల్లేశం, జి, భద్రయ్య, చిర్ర పాండురంగయ్య, వెంకన్న, శ్రీను, జలీల్ ,లింగస్వామి, వేణు, కిరణ్, పిడిఎస్ యు మండల కార్యదర్శి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ అంశంపై సమావేశం



జడ్చర్ల నవంబర్ 2,(నిజం చెపుతాం)

మున్సిపల్ కార్మికుల ఈపీఎఫ్ సమస్య పరిష్కరించకుంటే పోరాటానికి సిద్ధం. ఆకుల వెంకటేష్ రాష్ట్ర కార్యదర్శి...

శనివారం మునిసిపల్ పట్టణ కమిటీ సమావేశం మున్సిపల్ కార్యాలయం నందు కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షురాలు ఇందిరమ్మ,,రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ పాల్గొని జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు అంశాలు చర్చ చేసినారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2012నుండి 2014 సంవత్సరంవరకు కార్మికుల వేతనాల్లో ఈపీఎఫ్ రూపాయలు కటింగ్ చేసిన ఈపీఎఫ్ నిదికి జమ చేసిన 40 లక్షల రూపాయలు హైదరాబాద్ శాఖకు జమ చేసినట్లు చెబుతున్న అధికారులు మరి కార్మికుల వ్యక్తిగత అకౌంట్లో ఎందుకు వేయడం లేదో ఈ వైఫల్యం ఎవరిదో అని కార్మికులు ఆందోళన చెందుతున్నారు అని మరియు చనిపోయిన 44 మంది కార్మికుల కుటుంబాలకు రావాల్సిన బెనిఫిట్ కూడా 7 మంది కమిషనర్లు బదిలీ వెళ్లిపోయిన కూడా కార్మికులకు న్యాయం జరుగుతా లేదని ఎన్నో మార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన కూడా మార్పు లేదని, ఈపీఎఫ్ హైదరాబాద్ శాఖవారి నుండి జడ్చర్ల మున్సిపాలిటీకి 99 లక్షల పెనాల్టీ విధించినా కూడా, ఇట్టి ప్రజాధనం గత కమిషనర్ల వైఫల్యం మూలంగా ప్రజాధనం పెనాల్టీ రూపంలో చెల్లించినారని, అయినా కార్మికుల ఈపీఎఫ్ వ్యక్తిగత అకౌంట్లో చనిపోయిన కార్మికులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు, మా యొక్క రాష్ట్ర కమిటీ సూచన ప్రకారం రాబోయే రోజుల్లో ఈ యొక్క ఈపీఎఫ్ సమస్య పరిష్కారానికి పోరాటాన్ని ఉదృతం చేయడానికి ఈపీఎఫ్ కార్మికుల అకౌంట్లో సాధించుకోవడానికి ఎంతటి పోరాటానికైనా కమిటీ ఆధ్వర్యంలో కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశం లో ఉపాధ్యక్షురాలు మరియు సహాయ కార్యదర్శులు, అంజమ్మ, అలివేలు, అరుణ్ కుమార్, రమేషు మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి సర్క్యులర్,జీవోల ప్రకారము డ్రస్సులు, పనిముట్లు, నూనెలు సబ్బులు, ఇతరములు ఇవ్వకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని కూడా ఈ సమావేశంలో చర్చ చేసినారు.

# బీసీ జెఏసి ఆధ్వర్యంలో హైదరాబాద్ కు పెద్ద ఎత్తున తరలి వెళ్లిన బీసీ శ్రేణులు

### వరంగల్ జిల్లా అధ్యక్షులు, బీసీ జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 2(నిజం న్యూస్): హైదరాబాద్ బంజారాహిల్స్, కళింగ భవన్ లో జరిగే బీసీ జెఏసి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు, బీసీ జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఒక బస్సు, 2 కార్లలో పెద్ద ఎత్తున వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మేమెంతో మాకంతా రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు అనే నినాదంతో గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉదృతం చేయడానికి అదే విధంగా బీసీ లకు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం సాధించడానికి బీసీ జెఏసి ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్ కళింగ భవన్ లో జరిగే రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల నుండి బీసీ జెఏసి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఒక బస్సు, 2 కార్లలో పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు, జెఏసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా కార్యదర్శులు మారబోయిన రాములు యాదవ్, గాదగోని బిక్షపతి గౌడ్ లు, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, దుగ్గొండి మండల జెఏసి చైర్మన్ బండారి ప్రకాష్ ముదిరాజ్ చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, కందాల వెంకటేశ్వర్లు, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక, చెన్నూరి స్వామి ముదిరాజ్, కొక్కు అశోక్ ముదిరాజ్, మోకిడే శ్రీకాంత్ లతో పాటు బీసీ జెఏసి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి పాల్గొన్నారు.

# స్నేహితునికి ఆర్థిక సాయం అందించిన పూర్వవిద్యార్థులు



గార్ల, నవంబర్ 2, నిజం న్యూస్:-

స్నేహానికి కులం,మతం, ఆర్థిక భేదాలు ఉండవని నిరూపిస్తూ,1987-88 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ సహవిద్యార్థి చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం అందించారు. గార్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న డబ్బేటి శ్రీను గత కొన్ని రోజుకుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఈ మధ్యకాలంలోనే గుండెకు స్టంట్ వేయించుకుని చికిత్స పొంది కొలుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు, డబ్బేటి శ్రీను ఇంటికి వెళ్లి

శ్రీను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.27,000 వేల నగదును అందజేశారు. గతంలో కూడా ఈ బృందం ఆర్థిక ఇబ్బందులలో ఉన్న కొందరు మిత్రులకు 2లక్షల రూపాల మేరకు ఆర్థిక సహాయం అందించారు. తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందిస్తున్న మిత్రులందరికీ శ్రీను కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోహిబిషన్ ఎక్సయిజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్ వడ్లమూడి నాగేశ్వరరావు, చంద్రశేఖర్ గౌడ్, హనుమంతు(పారెస్ట్) వెంకన్న, గంజి.రవి శంకర్,మజీద్, ఉయ్యాల సునీత తదితరులు పాల్గొన్నారు.

# 60వ వారం విజయవంతంగా కొనసాగిన ఉచిత భోజన కార్యక్రమం




నవాబ్ పేట నవంబర్ 2, (నిజం చెపుతాం):

నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుండి మరియు తండాల నుండి దాదాపు 70 గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు జెకె కుటుంబ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా ముగిసింది.

# అమర వీరుల ఆశయ సాధనకైఉద్యమిద్దాం



నవంబర్1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలను జరపండి.

-సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ.

బయ్యారం:నవంబర్,02,(నిజం చెపుతాం):

నవంబర్1 నుండి 9 వరకు అమర వీరుల సంస్మరణ సభలు జరపాలని అని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం బయ్యారం మండలంలో గల కాచనపల్లి అమరవీరుల స్తూపం, తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపం,తుడుం రామన్న స్మారక స్థూపం,ఇర్సులాపురం అమర వీరుల స్తూపం,రామగుండాల అమరవీరుల స్థూపం,కారుకొండ చేపూరి ధనుంజయ,చేపూరి రంగన్న స్మారక స్థూపం,అల్లిగూడెంలోని ముఖ్తార్ పాషన్న,దొరన్నల స్మారక స్థూపం,చేరువుముందు కొత్తగూడెం తాటి ముత్తన్న స్మారక స్థూపాలపై పార్టీ జెండాలు ఆవిష్కరించి అమరవీరుల సంస్మరణ సభలు జరుపడం జరిగింది.ఈ కార్యక్రమాలలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్యతో పాటు పార్టీ,ప్రజాసంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులు ఎస్కే.మదార్,బండపల్లి వెంకటేశ్వర్లు,కన్మంతరెడ్డి,భాస్కర్ రెడ్డి,కవిత.అరెం కోటమ్మ లు పాల్గొని మాట్లాడుతు భారత విప్లవోద్యమ చరిత్రలో అనేక మంది కమ్యూనిస్టు విప్లవ కారులు విప్లవోద్యమ నిర్మాణం కోసం,ప్రజల కోసం తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని వారన్నారు.నవంబర్ నెలలోనే కమ్యూనిస్టు విప్లవ కారులైన అగ్రశ్రేణి నాయకులు,కార్యకర్తలు అమరులైనారని అన్నారు.మార్క్సిజం.లెనినిజ. మావో ఆలోచనా విధానాన్ని మార్గ దర్శకంగా తీసుకొని నక్సల్బరి,శ్రీకాకుళ పోరాటాలు ముందుకు వచ్చాయని,ఈ పోరాటాల ప్రభావంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో గోదావరి లోయ విప్లవోద్యమానికి పునాదులు వేశారని,ఈ విప్లవోద్యమ స్ఫూర్తితో అనేక మంది ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజల తరపున నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు.ప్రభుత్వం ఉద్యమాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని అనేక కుట్రలు పన్ని ఎంతోమంది విప్లవ కారులను నిర్దాక్షిణ్యంగా,క్రూరంగా కాల్చి చంపిందని అన్నారు.విప్లవ కారుల నాయకత్వంలో లక్షలాది ఎకరాల పోడు భూములను ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర ఉందన్నారు.అమర వీరులను స్మరించుకోవడం అంటే వారి త్యాగాలను,ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లినప్పుడు మాత్రమే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని వారు అన్నారు.గ్రామ, గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు జరుపాలని పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొదుమూరి వీరభద్రం,కుంజ వసంత,గణేష్,కుక్కమూడి జనార్ధన్,చంద అరుణ,గుగులోతు హన్మా,రాంబాబు,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్



గూడూరు ప్రతినిధి నవంబర్ 02 నిజం చెబుతాం:

గూడూరు మండలం అయోధ్య పురం గ్రామానికి చెందిన మాదాటి నారాయణ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన జాటోతు హుస్సేన్ నాయక్ ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామపార్టీ అధ్యక్షుడు బూరుగు సాయికుమార్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి ముత్యం సురేష్ మరియు నాయకులు కోల శ్రీనివాస్ పూజారి అఖిల్ ముత్యం మహేష్ బత్తుల కోటయ్య అనంతుల సందీప్. పూజారి అజయ్ వల్లల సందీప్ గాంధసిరి యోగేంద్ర ముంజల రంజిత్ తదితులూరు పాల్గొనడం జరిగింది.

# అనుమతి లేని అక్రమముగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

డిండి నవంబర్ 2, నిజంచెపుతాం:

డిండి మండలములో డిండి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ నెంబర్స్ లేనటువంటి మూడు (3)టాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు డిండి స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిహెచ్ బాలకృష్ణ వెల్లడించారు ఈ కేసును సంబంధించి స్టేషన్ హౌస్ ఆఫీసర్ అందించిన వివరాల ప్రకారం నేడు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా డిండి వాగు నుండి 3 ఇసుక టాక్టర్లను ప్రతాప్ నగర్ గ్రామము వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని టాక్టర్లను మరియు ట్రాలీలను స్వాధీనం చేసుకున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ మాట్లాడుతూ ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.

